Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 96

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 26, సెప్టెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కుంభకోణం గుట్టురట్టు



2లో..

# అయోమయ పరిస్థితిలో తెలంగాణ బిజేపి

మళ్ళీ అరెస్టుల ప్రచారంతో ఊపుకు ప్రయత్నమా ? ఎవరికొరకు ఎవరిని బలి చేస్తారో ? దక్షిణ భారతంలోఅధికారంలో ఉన్న ఏకైక కర్ణాటక రాష్ట్రంలో, అధికారం కోల్పోయిన బిజెపి, తెలంగాణలో కూడా అధికారం రావడం సాధ్యం కాదనుకొని, నీరుగారిపోయింది. కానీ తెలంగాణలో తాము గెలవకున్నా, కాంగ్రెస్ బలపడడం చూస్తూ ఊరుకోలేని కేంద్ర బిజెపి నాయకత్వం, మళ్ళీ ఢిల్లీ లిక్కర్ కేసు అరెస్టుతో సంచలనం సృష్టించాలని చూస్తుందా? ఎవరి కొరకు ఎవరిని బలి ఇవ్వనున్నారు? బిజెపి-కాంగ్రెస్- బీ ఆర్ ఎస్‌ల తీరుపై ప్రత్యేక కథనం

- తెలంగాణలో కాంగ్రెస్ ను కట్టడి చేయడానికి బిజేపి ఎవరిని బలి పెట్టనుంది
- రాబోయే ఎన్నికల్లో గెలువలేని బిజేపి, బియారెస్ కు పరోక్ష మద్దతు ఇవ్వడం లేదా?
- ఢిల్లీ లిక్కర్ కేసును మళ్ళీ తెరపైకి తేవడంలో ఆంతర్యం ఏమిటి ?
- ఎమ్మెల్సీల నియామకంలో గవర్నర్ వ్యవహారం దేనికి సంకేతం ?



(సిహెచ్ వి ప్రభాకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్)

మరో మూడు నెలల్లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిజేపి అనుకున్న రీతిలో 119 స్థానాలలో పోటీ చేయాలేకపోవడం, పార్టీ కార్యకర్తల్లో ఏర్పడ్డ నిరాసక్తతను పోగొట్టడానికి బిజెపి ఈ నెలాఖరులోగా ఏదో పెద్ద ఎత్తు వేయనున్నట్లు తెలుస్తుంది.




మిగతా 2లో..

## సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎయిర్ అంబులెన్సులు

- హెలికాప్టర్ ద్వారా వారిని దవాఖానకు తరలిస్తాం
- ఇదే వేదికగా 310 మంది ఫార్మసిస్టులకు మంత్రి హరీశ్‌రావు పోస్టింగ్ ఆర్డర్స్
- నిమ్స్ ఆస్పత్రిలో ఆరు నెలల్లోనే 100 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్లు
- 9 ఏళ్లలో వైద్య శాఖలో 22,600 పోస్టులు భర్తీ : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,సెప్టెంబర్25 : త్వరలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎయిర్ అంబులెన్సులు ప్రవేశపెట్టబోతున్నాం అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏ మూలన అత్యవసర పరిస్థితి ఏర్పడిన హెలికాప్టర్ ద్వారా వారిని దవాఖానకు తరలిస్తాం. కోటీశ్వరులకే పరిమితమైన ఈ సేవలను పేదలకు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌ది మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు. రవీంద్ర భారతి వేదికగా తెలంగాణ వైద్యారోగ్య శాఖ పదేళ్ల ప్రగతి నివేదికను మంత్రి హరీశ్ రావు సోమవారం విడుదల చేశారు. ఇదే వేదికగా 310 మంది ఫార్మసిస్టులకు మంత్రి హరీశ్‌రావు పోస్టింగ్ ఆర్డర్స్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. నేడు ఫార్మసిస్టులుగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందుతూ వైద్య ఆరోగ్యశాఖ కుటుంబంలో చేరుతున్న 310 మంది ఫార్మసిస్టులకు స్వాగతం తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలో 105, టీవీవీపీ పరిధిలోని 135, డీఎంఈ 70 పోస్టులకు గాను మొత్తం 310 మంది ఎంపికయ్యారని



పేర్కొన్నారు. ఆస్పత్రిలో సేవలు బాగుండాలంటే అందరికీ తగినన్ని ఔషధాలు ఉండాలి. ఔషధాలను సమకూర్చడం, రోగులకు అందించడంలో ఫార్మసిస్టులది కీలకపాత్ర. ప్రభుత్వ ఉద్యోగం అనేది గొప్ప అవకాశం. ప్రైవేటు ఉద్యోగాలతో ఉపాధి దొరికితే.. ప్రభుత్వ ఉద్యోగులకు.. ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతుంది. రోగులకు చిరునవ్వుతో మందులు అందిస్తే వారు ఎంతో సంతోషిస్తారు అని హరీశ్‌రావు తెలిపారు.

మిగతా 2లో..

## 5 రోజులే గడువు

- పెద్ద నోట్ల మార్పిడికి పెట్టిన డెడ్‌లైన్‌ను ఆర్బీఐ పొడగించే అవకాశం
- ఒకరోజు దేశంలోని పలు ప్రాంతాల్లోని బ్యాంకులకు సెలవు
- 25 నుంచి 27 వరకూ బ్యాంకులు యథావిధిగా...



న్యూఢిల్లీ,సెప్టెంబర్25 : రూ.2వేల కరెన్సీ నోట్లను మార్కెట్లో చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు గత మే 19న ఆర్బీఐ ప్రకటించింది. కరెన్సీ నోట్లను మార్చుకోవడానికి గానీ, బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి గానీ సెప్టెంబర్ 30 వరకు ఆర్బీఐ గడువు విధించింది. ఈ క్రమంలో ఆర్బీఐ విధించిన డెడ్‌లైన్ మరో ఐదు రోజుల్లో ముగియబోతోంది. ఈ క్రమంలోనే ఎవరైన తమ వద్ద ఇంకా రూ.2వేల నోట్లు ఉంటే మార్చుకుంటే బెటర్. కాగా, ఈ నోట్ల మార్చుకునేందుకు 5 రోజులే సమయం ఉండగా.. అందులో ఒకరోజు దేశంలోని పలు ప్రాంతాల్లోని బ్యాంకులకు సెలవు ఉంది. సెప్టెంబర్ 25 నుంచి 27

మిగతా 2లో..

# మహిళా బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం


- రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బయటకు జారుకున్నారని ఆరోపణలు
- దశాబ్దాలుగా ఊరిస్తున్న మహిళా బిల్లుకు ఎట్టకేలకు మోక్షం
- బీజేపీ ఎంపీలు ఓటింగ్‌కు దూరంగా ఉండటంపై సర్వత్రా విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్25 : మహిళా రిజర్వేషన్ బిల్లు ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. మొత్తం 523 మంది సభ్యులకుగానూ 454 ఓట్లురాగా.. దశాబ్దాలుగా ఊరిస్తున్న మహిళా బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. అయితే, తెలంగాణలో ఇప్పుడు ఈ మహిళా బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం నడుస్తున్నది. వారు ఎందుకు ఓటింగ్‌లో పాల్గొనలేదో కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరువర్గాలు పరస్పర ఆరోపణలతో మహిళలపై తమకున్న చిత్తశుద్ధిని బయటపెట్టుకొన్నారు. ప్రధాని మోదీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడితే ఏకంగా 60కిపైగా మంది బీజేపీ ఎంపీలు ఓటింగ్‌కు దూరంగా ఉండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా అభ్యున్నతిపై బీజేపీ ఎంపీలకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా? అని మహిళా లోకం ప్రశ్నిస్తున్నది. ఆ రెండుపార్టీల నాయకులూ దొంగలేనని, మహిళలకు తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడుతున్నారు. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ మడమతిప్పని పోరాటం చేసింది. స్వరాష్ట్రంలో

మిగతా 2లో..




## ప్రజానాడి




## నిఫా కేసులు కొత్తగా నమోదు కాలేదు

ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లోనే తరగతులు జరుగుతాయని అధికారుల వెల్లడి



తిరువనంతపురం,సెప్టెంబర్25: కేరళలోని కోజికోడ్ జిల్లాలో నిఫా కేసులు కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. నిఫా కేసుల నేపథ్యంలో కోజికోడ్ వ్యాప్తంగా సెప్టెంబర్ 14 నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన విషయం విదితమే. అయితే సెప్టెంబర్ 16వ తేదీ నుంచి కొత్తగా నిఫా పాజిటివ్ కేసులు నమోదు కాకపోవడంతో.. విద్యాసంస్థలు తిరిగి తెరుస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు తప్పనిసరిగా మాస్కు ధరించాలని, హ్యాండ్ శానిటైజర్లు వినియోగించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 2లో..

## మూసీ పరిరక్షణకు కీలక అడుగు

- గత ప్రభుత్వాలు వల్ల మురికికూపంగా మారిన మూసీ
- మూసీ, ఈసీ నదులపై రూ.545 కోట్లతో బ్రిడ్జిల నిర్మాణం
- త్వరలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ
- మరో 40 వైల ఇండ్లు అందజేత
- పురపాలక శాఖ మంత్రి కేటీఆర్?
- పలు వంతెనలకు మంత్రి కేటీఆర్? శంకుస్థాపన



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-25) : హైదరాబాద్‌లో పలు వంతెనలకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తున్నారు. తొలుత ఫతుల్లగూడ-పీర్జాదిగూడ వంతెనకు ఆయన శంకుస్థాపన చేశారు. మూసీ నది.. హైదరాబాద్‌కు గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చిన నదిగా ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ట్టించుకోకపోవడంతో మురికి కూపంగా మారిపోయిందని చెప్పారు. మూసీ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా.. ఈరోజు కీలకమైన మొదటి అడుగు పడుతుందని కేటీఆర్ వివరించారు. ఇందులో భాగంగానే ఎస్టీపీల నిర్మాణం చేపడుతున్నామని కేటీఆర్ తెలిపారు. అక్కడి నుంచి నేరుగా ఉప్పల్ శిల్పారామం వద్ద చేరుకున్న ఆయన.. 5 మూసీ వంతెనలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలోనే రూ.152 కోట్ల అంచనావ్యయంతో మూసారాంబాగ్-అంబర్‌పేట మూసీ వంతెనకు శంకుస్థాపన చేసిన మంత్రి.. అనంతరం మీడియాతో మాట్లాడారు. మూసీ, ఈసీ నదులపై రూ.545 కోట్లతో 14 బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని కేటీఆర్ తెలిపారు. మూసారాంబాగ్‌లో

మిగతా 2లో..

prajamantalau daily pages (26-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/26/2023 4:59 AM Page 2



## విద్యుత్‌షాక్‌తో బాలుడి మృతి



యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్25 : జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. వినాయకుడి మండపం వద్ద విద్యుత్ వైర్లు తగిలి బాలుడి మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మతుర్కపల్లి మండలం దత్తాయిపల్లిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఆదిత్య (6) అనే బాలుడు వినాయకుడి మండపం వద్ద అన్నదానం చేస్తున్న సమయంలో ప్రమాదవాశాత్తు విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతితో తల్లి దండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా, అనుమతి లేకుండా ఇష్టానుసారంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేయడం, తగు జాగ్రత్తలు తీజుకోకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు.

## స్వామివారి దర్శనానికి టిక్కెట్ల విక్రయం

హైదరాబాద్,సెప్టెంబర్25 : డిసెంబర్ 1 నుంచి 22 వరకు రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లను సోమవారం ఉదయం 10 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోటా, శ్రీవాణి ట్రస్ట్ కోటా టికెట్లను టీటీడీ విడుదల ఆదివారం చేసింది. తిరుమల బ్రహ్మోత్సవాలు ఏడోరోజైన ఆదివారం ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. రాత్రి 7 గంటలకు శ్రీనివాసుడు చంద్రప్రభ వాహనంపై ఊరేగాడు. ఆదివారం బ్రేక్, ప్రత్యేక దర్శనాలను టీటీడీ అధికారులు రద్దు చేశారు. మంగళవారంతో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయాయి. దీంతో భక్తులు బయట క్యూలైన్‌లో వేచిఉన్నారు. టోకెన్ లేని భక్తులకు సర్వదర్శానికి 18 గంటల సమయం పడుతున్నది.

## జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు



హైదరాబాద్,సెప్టెంబర్25 : రాగల రెండు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం తెలిపింది. అక్టోబర్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాల తిరోగమనం ప్రారంభమవుతుందని వెల్లడించింది. హైదరాబాద్‌తో సహా మొత్తం రాష్ట్రం సెప్టెంబర్ చివరి వరకు సాధారణ వర్షపాతం ఉంటుం దని, అక్టోబర్ ప్రారంభంలో వాతావరణం క్రమంగా మారుతుందని చెప్పింది. సోమవారం, మంగళవారాల్లో వివిధ జిల్లాల్లో నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



తిరుపతి,సెప్టెంబర్25: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. గోవింద నామస్మరణతో తిరుమాడ వీధులు మారుమ్రోగుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం మహారథంపై కొలువుదీరి శ్రీదేవిభూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వంతో ఉప్పొంగి పోతున్నారు. కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. రాత్రి 7 గంటలకు అశ్వ వాహనంపై స్వామివారు విహరించనున్నారు.

## పోలీసులను ఆశ్రయించిన ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నారాయణ మూర్తి భార్య సుధామూర్తి



న్యూఢిల్లీ, సెప్టెంబర్25 : ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ నారాయణ మూర్తి భార్య సుధా మూర్తి అందరికీ సుపరిచితులే. విద్యావేత్త, రచయిత, అంతకుమించి గొప్ప మానవతా మూర్తిగా పేరు పొందారు. ప్రస్తుతం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గా కొనసాగుతున్నారు. కాగా, తాజాగా సుధామూర్తి పోలీసులను ఆశ్రయించారు. తన పేరును దుర్వినియోగ పరుస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. తనకు సంబంధం లేని కార్యక్రమాల్లో తన పేరును ప్రస్తావిస్తూ కొందరు డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సుధామూర్తి తరఫున తన ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. అమెరికాలో సెప్టెంబరు 26న జరగనున్న మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి సుధామూర్తి హాజరవుతారంటూ? శ్రుతి అనే మహిళ ఒక్కొక్కరి నుంచి 40 డాలర్లు డబ్బు తీసుకుంది. ఈ వ్యవహారం సుధామూర్తి కార్యాలయం దృష్టికి రావడంతో సీరియస్ గా తీసుకున్నారు. మరోఘ టనలో, కన్నడకూట నార్తన్ కాలిఫోర్నియా 50వ వార్షికోత్సవం సందర్భంగా సుధామూర్తికి ఇటీవలే ఆహ్వానం అందింది. అయితే, బిజీ షెడ్యూల్ కారణంగా ఆమె ఆ ఆహ్వానాన్ని తిరస్కరించారు. అయినప్పటికీకొందరు సుధామూర్తి ఆ కార్యక్రమానికి హాజరువుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేశారు. ఈ మేరకు డబ్బు వసూలు చేశారు. ఈ విషయం ఆగస్టు 30వ తేదీన సుధామూర్తి దృష్టికి చేరింది. లావణ్య అనే మహిళ తాను సుధామూర్తి వ్యక్తిగత కార్య దర్శిని అని చెప్పి పలువురిని మోసం చేసినట్లు తేలింది. దీంతో అప్రమత్తమైన సుధామూర్తి లావణ్య, శ్రుతిపై బెంగళూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆసియా గేమ్స్‌లో భారత్‌కు పతకాల పంట

### షూటింగ్ విభాగంలో ఐదో పతకం



హాంగ్జౌ, సెప్టెంబర్25 : ఆసియా గేమ్స్‌లో భారత్‌కు పతకాల పంట పండుతోంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల షూటింగ్ విభాగంలో ఐదో పతకం దక్కింది. మెన్స్ 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో ఆదర్శ్ సింగ్ టీమ్ కాంస్యం నెగ్గింది. విజయ్‌వీర్ సిధు, అనిష్ భన్వాలా, ఆదర్శ్ సింగ్‌లతో కూడిన జట్టు 1718 స్కోర్‌తో మూడో స్థానంలో నిలిచి కాంస్యం గెలుచుకుంది. 1765 స్కోర్‌తో చైనా గోల్డ్ మెడల్ గెలువగా, 1734 స్కోర్‌తో కొరియా సిల్వర్ దక్కించుకుంది. అంతకుముందు పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో ఐశ్వరి ప్రతాప్ సింగ్ తోమర్‌కు కాంస్యం సాధించాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో రుద్రాంక్ష్ పాటిల్, దివ్యాన్ష్ సింగ్ పన్వర్, ఐశ్వరి తోమర్‌లతో కూడిన టీమ్ బంగారు పతకం గెలిచింది. ఆదివారం మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో రమిత, మొహులీ ఘోష్, ఆషి చౌక్సీతో కూడిన జట్టు రజత పతకం నెగ్గింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో రమిత జిందాల్ కాంస్య పతకం గెలుచుకుంది. దాంతో ఇప్పటివరకు షూటింగ్‌లో భారత్ నెగ్గిన పతకాల సంఖ్య ఐదుకు పెరిగింది. మొత్తం పతకాల సంఖ్య 10కి చేరింది.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దుపై

# రేపు విచారించనున్న న్యాయస్థానం

- అత్యవసర విచారణకు లంచ్ మోషన్ అనుమతి కోరుతు పిటిషన్ దాఖలు
- ప్రధానంగా 3 అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం



హైదరాబాద్,సెప్టెంబర్25 : గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దుపై హైకోర్టు డివిజన్ బెంచ్‌ను టీఎస్‌పీఎస్సీ ఆశ్రయించింది. ప్రిలిమ్స్‌ను రద్దు చేస్తూ ఈ నెల 23న సింగిల్ బెంచ్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీలుకు వెళ్లింది. అత్యవసర విచారణకు లంచ్ మోషన్ అనుమతి కోరుతు పిటిషన్ దాఖలు చేసింది. అయితే దీనిపై మంగళవారం విచారిస్తామని హైకోర్టు డివిజన్ బెంచ్ తెలిపింది. దీంతో గ్రూప్ రద్దుపై హైకోర్టు మంగ ళవారం విచారించనుంది. కాగా, ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించిన తీరు, పరీక్ష నిర్వహణకు చేపట్టిన జాగ్రత్తలు తదితర అంశాలతో టీఎస్‌పీఎస్సీ అప్పీల్‌కు వెళ్లింది. అందులో ప్రధానంగా 3 అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. నిరుడు అక్టోబర్ 16న తొలిసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేసిన టీఎస్‌పీఎస్సీ.. ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన పరీక్షలో బయోమెట్రిక్‌ను ఎందుకు అమలు చేయలేదన్న విషయంపై డివిజన్ బెంచ్‌కు స్పష్టత ఇవ్వనున్నది. ప్రిలిమ్స్‌కు హాజరైన 2,33,506 మంది అభ్యర్థుల్లో కేవలం ముగ్గురి కోసం పరీక్షను మళ్లీ వాయిదా వేస్తే మిగిలిన 2,33,503 మంది ఇబ్బంది పడతారని, వారిపై ఆర్థిక భారం పడటంతోపాటు ఎంతో విలువైన సమయం వృథా అవుతుందనే విషయాన్ని ప్రధానంగా ప్రసావించబోతున్నది. గ్రూప్-1 ఉద్యోగానికి ప్రిలిమినరీ పరీక్షే ప్రధానం కాదని, మెయిన్స్ పరీక్ష కూడా ఉన్నదనే విషయాన్ని బలంగా వినిపించాలని కమిషన్ భావిస్తున్నట్టు తెలిసింది. ఉద్యోగ నియామక పరీక్షకు తొలిసారి టీఎస్‌పీఎస్సీయే ప్రయోగాత్మ కంగా బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. సివిల్ సర్వీస్ నియామకాల కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే పరీక్షల్లోనూ ఈ విధానం లేదు. నిరుడు అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ సమయంలో బయోమెట్రిక్ హాజరు తీసుకునేటప్పుడు కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. అభ్యర్థుల్లో చాలా మంది ఒకేసారి పరీక్షా కేంద్రాలకు రావడం, సమయం సరిపోక పోవడం తదితర అంశాలు ఇందుకు కారణం. వీటిని పరిగణనలోకి తీసుకున్న టీఎస్‌పీఎస్సీ రెండోసారి ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించినప్పుడు అభ్యర్థుల సౌలభ్యం కోసమే బయోమెట్రిక్ విధానాన్ని తొలగించింది. ఈ విషయాన్ని అభ్యర్థులందరికీ ముందుగానే తెలియజేయడంతో పాటు ప్రతి పరీక్షా కేంద్రంలో పకడ్బందీగా మూడంచెల తనిఖీలు చేపట్టింది. పరీక్ష జరిగిన రోజు ప్రాథమిక సమాచారం మేరకే అభ్యర్థుల సంఖ్యను తెలిపిన టీఎస్‌పీఎస్సీ.. ఓఎంఆర్ పత్రాల స్కానింగ్ తర్వాత మొత్తం అభ్యర్థుల సంఖ్యను ప్రకటించింది. ఈ అంశాలను కూలం కషంగా హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వివరించాలని కమిషన్ భావిస్తున్నది.

## గృహ, వాణిజ్య రుణాలు పొంది బ్యాంకులను మోసం చేసిన

# కుంభకోణం గుట్టురట్టు

- నకిలీ ఫోర్జరీ పత్రాలు, రబ్బరు స్టాంపులను తయారుచేసే అతిపెద్ద ముఠాను పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-25) : కేంద్ర నిఘా విభాగాలు సైతం ఛేదించలేని ఎన్నో కేసులను పరిష్కరిస్తూ తెలంగాణ పోలీసులు గ్రేట్ అనేలా చేస్తున్నారు. శాంతిభద్రతలు, ప్రజల రక్షణ విధులు సమర్థంగా నిర్వర్తిస్తూనే పౌరుల డాటా చౌర్యం లాంటి కేసులను ఛేదిస్తూ రాష్ట్ర పోలీస్ పవర్‌ను చూపిస్తున్నారు. కేసీఆర్ సర్కారు అండతో మన పోలీసులు ఎన్నో కేసులను పరిష్కరిస్తున్నారు. ఇదే సమయంలో దేశంలో పలు నిఘా వ్యవస్థల లోపాలను బయటపెడుతున్నారు. పౌరుల డాటా చౌర్యం కేసునే తీసుకొంటే.. ప్రజల వ్యక్తిగత సమాచారం అంగట్లో సరుకులా మారింది. డాటా చోరీ జరుగుతున్న తీరును సైబరాబాద్ పోలీసులు బట్టబయలు చేశారు. ఒక ఫేక్ కాల్ సెంటర్‌ను పట్టుకొని తీగలాగితే డొంక కదిలింది. ఆ కాల్ సెంటర్‌కు వచ్చే డాటా వివరాలు, పౌరుల డాటా చౌర్యానికి గురవుతున్న తీరును మన పోలీసులు బహిర్గతం చేశారు. దీన్ని సీరియస్‌గా తీసుకొన్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర.. కేంద్రప్రభుత్వ వ్యవస్థలు, ఆయా కంపెనీల ప్రతినిధులకు ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతపై స్వయంగా లేఖ రాశారు. ఆ తర్వాతే కేంద్ర హోంశాఖ ప్రజల వ్యక్తిగత డాటా భద్రతకు సరైన మార్గదర్శకాలు ఉండాలని నిర్ణయించి, డాటా ప్రొటెక్షన్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఇది ఒక విప్లవాత్మక మార్పు. ఇటీవల నకిలీ ఫోర్జరీ పత్రాలు, రబ్బరు స్టాంపులను తయారుచేసే అతిపెద్ద ముఠాను సైబరాబాద్ పోలీసులు పట్టుకొన్నారు. సదరు ముఠా తయారుచేసే నకిలీ పత్రాలతో బ్యాంకుల్లో పెద్దఎత్తున గృహ, వాణిజ్య రుణాలు పొంది బ్యాంకులను మోసం చేసిన కుంభకోణం గుట్టురట్టు రట్టయ్యింది. ఈ నకిలీ పత్రాలతో రూ.వందల కోట్ల స్కాం జరిగి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ మోసం బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపింది. బ్యాంకులు రుణాల జారీ సమయంలోనే లేయర్ల క్షుణ్ణమైన తనిఖీలు అవసరమని గుర్తించేలా చేసింది. అంతేకాదు.. నకిలీ విత్తన ముఠాలను మన పోలీసులు ఎక్కడికక్కడ ఏరి పారేస్తున్నారు. వ్యవసాయశాఖతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రైతులు అసలైన విత్తనాలు, నకిలీలను గుర్తించేలా శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఈ పని చేయాల్సింది కేంద్ర వ్యవసాయ శాఖ. కానీ, ఆ శాఖ ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం చేయకపోవటం విచారకరం. పలు వ్యవస్థల్లోని లోపాలను బహిర్గతం చేస్తున్న సైబరాబాద్ పోలీసులు.. ఆయా వ్యవస్థలు లోపాలను సరిదిద్దుకొనేలా కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ముమ్మరం చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

## రేషన్ కార్డుల కేవైసీ ప్రక్రియపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ లేఖ

హైదరాబాద్,సెప్టెంబర్25 : రేషన్ కార్డుల కేవైసీ ప్రక్రియపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ లేఖ రాశారు. ప్రవాస తెలంగాణీయుల ప్రయోజనాలు కాపాడడానికి నిబంధనలు పున: సమీక్షించాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణ రేషన్ కార్డుదారుల ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడతారు. తెలంగాణ పౌరులెవరూ ఆందోళనలకు గురికావద్దు అని మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి మంత్రి గంగుల కమలాకర్ లేఖ రాశారు. ఆహారభద్రతా కార్డుల్లో నూతనంగా కేవైసీ నిబంధనలు అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తెలంగాణ ప్రజల్లో నెలకొన్న తీవ్ర ఆందోళనకర పరిస్థితులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేశం మొత్తం పరిస్థితులకు తెలంగాణ పరిస్థితులకు గల వైవిధ్యం విభిన్నమైనది. దశాబ్దాల కాంగ్రెస్ పాలనా వైఫల్యాల వల్ల సరైన ఉపాధి లేక ఇక్కడి ప్రజలు పెద్ద సంఖ్యలో గల్ఫ్, ఇతర దేశాలతో పాటు దేశంలోని ముంబై, భీవండి తదితర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వేలాది మంది వలసలు పోయి బతికే దౌర్భాగ్య పరిస్థితులు తలెత్తాయి. ఈ దుస్థితిని రూపుమాపడానికే తమ సీఎం కేసీఆర్ సారథ్యంలో సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నాము. సాధించిన తెలంగాణను దేశంలోనే అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుకుంటున్నాము. ఇప్పటికే సాగునీరు, తాగునీరు, పరిశ్రమల ఏర్పాటు తదితర కీలక రంగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించి మౌలిక వసతులు సహా అన్ని రంగాల్లో దేశానికి మార్గనిర్దేశకత్వం వహిస్తున్నాము. ఈ కృషితో ప్రస్తుతం వలసలను అరికట్టడంతో పాటు గతంలో వలసపోయిన తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున తిరిగి స్వరాష్ట్రం రావడానికి ప్రోత్సాహిస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

# అయోమయ పరిస్థితిలో తెలంగాణ బిజేపి

(మొదటిపేజీ తరువాయి)

ఖచ్చితంగా తెలంగాణలో అధికారంలోకి రావలనే ఆశయంతో ఎన్నో ప్రయత్నాలు చేసిన బిజేపి అధినాయకత్వం, ఎందుకో మరి గత ఆరునెలలో చిటికీలబడిందనే విషయం ఆ పార్టీ నాయకులే పరోక్షంగా సహకరిస్తున్నారు. కనీసం మర్యాదకరమైన రీతిలోనైనా పోటీ చేసి, కొన్ని స్థానలైనా గెలుపొందలని భావిస్తున్నట్లు, రాజా సింగ్ లాంటి వారిని దూరం చేసుకోవద్దని చూస్తున్నట్లు తెలు స్తుంది. మరో వైపు అనూహ్యంగా, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో పుంజుకొంటుందనేది అందరూ అంగీకరిస్తున్న అంశం. కానీ అది ఎంత వరకనేది ప్రశ్నే. పార్టీలోని సినీయర్లలో ఐక్యతారాగం ఇప్పుడున్నట్టే, ఎన్నికల సమయం వరకు కొనసాగితే, అధికారంలోకి రావడం తమకే మాత్రం కష్టం కాదని కాంగ్రెస్ నాయకులు చెప్పుకొంటున్నారు. కానీ సినియర్లలో ఐక్యతే పెద్ద ప్రశ్న. కాంగ్రెస్ లో చేరుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతుంది. ఇది వాపా ? బాలుపా? తెలియని పరిస్థితి. సీనియర్ల విషయం ఎలా ఉన్నా, బిజేపి, భారతీయ రాష్ట్ర సమితి అసంతృప్త నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బిజేపిలో చేరుతారనుకొన్న తుమ్మల, పొంగులేటి, జూపల్లి లాంటి నాయకులు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ ను వీడిన వారిని కూడా రేవంత్ రెడ్డి చొరవతో మళ్ళీ పార్టీలోకి వస్తున్నారు. అదే సమయంలో గత సంవత్సర కాలంగా చెప్పుకోదగ్గ జిల్లా స్థాయి నాయకులే బిజేపి వైపు చూడడం లేదు. దీనికంతటికి పార్టీలోని వర్గాలే కారణమని, దానికి తోడు కేంద్ర నాయకత్వం కూడా తెలంగాణలో అధికారంలోకి రావడం అనే విషయాన్ని కొంతకాలం పక్కన పెట్టిందనే వార్తలు కూడా ఇక్కడి క్యాడర్ కు కొలుకొని దెబ్బకొట్టింది.

### ప్రాంతీయ పార్టీలతో బిజేపి సఖ్యత

ముఖ్యంగా భారతీయ రాష్ట్ర సమితి పార్టీతో కొంత కాలం సఖ్యత కొనసాగించాలని, ఉత్తర భారతంలో తగ్గనున్న బలాన్ని దక్షిణాన ఉన్న ప్రాంతీయ పార్టీల సహకారంతో అధికారం నిలబెట్టుకోవాలని ఆలోచిస్తుందనే వార్తలు కూడా వినవస్తున్నాయి కర్ణాటకలో ఓడిపోయిన బిజేపి, దక్షిణాన ఉనికి లేకుండా కారాదని, ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట శతృత్వం పెంచుకోవద్దని, దాని ఫలితాలు మొదటికే ముప్పు రావచ్చని కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. మహారాష్ట్రలో శివసేన పార్టీ తో తెగతెంపులు చేసుకొన, ఆతరువాత పార్టీని చీల్చినయ, ఫలితం దక్కలేదు. అక్కడ బిజేపి పూర్తిగా దెబ్బతిన్నట్లు సర్వేలు తెలుపుతున్నాయి. మహారాష్ట్ర, బీహార్ ప్రయోగాలు లాభించిన దానికన్నా, ఎక్కువ నష్టాన్నే కలిగించనున్నట్లు బిజేపి వార్ రూమ్ లో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. అలాగే గతంలో ప్రయోగించిన %--%హిందుత్వ కార్డు%--% రాబోయే సాధారణ ఎన్నికల్లో లాభించక పోవచ్చనే సర్వేల ఫలితాల వల్లనే, అనూహ్యంగా ప్రత్యేక ప్లార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి, మహిళా బిల్లు ఆమోదించారనే ప్రచారం ఉంది. మహిళా బిల్లు ఆమోదించినా, అమలు మాత్రం 2029 ఎన్నికల వరకు, లేదా మరి కొంత కాలం వరకు అమలు కాకపోవడం కూడా, బిజేపికి అంతగా లాభించక పోవచ్చనే వార్తలు ఉన్నాయి.

### మరి తెలంగాణలో బిజేపి నాయకులు ఏం చేయబోతున్నారు ?

తెలంగాణ బిజేపి లో నాయకులు ఎవరికి వారుగా విడిపోయి, రహస్య సమావేశాలలు ఏర్పాటు చేసి, ఒకరిపై ఒకరు కత్తులు నూరుతున్నారు. బండి సంజయ్ ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించే వరకు కేంద్ర నాయకత్వం చెవిలో జోరిగలాగా పోరు పెట్టిన వారినే లక్ష్యంగా, బండి వర్గం లేదా ఈటల వ్యతిరేక వర్గం మళ్ళీ కేంద్రం చుట్టూ తిరుగున్నారు. గత ఆరునెలల్లో పోయిన బిజేపి పరువును మల్లి కూడగట్టుకోవాలని, ఊపు మీద ఉన్న కాంగ్రెస్ ను కట్టడి చేయడానికి కొత్త ప్రణాళికలు రచిస్తున్నట్లుగా చెప్పుకొంటున్నారు. ఇతర రాష్ట్రాలలో మాదిరి తెలంగాణ కాంగ్రెస్ నాయకులపై ఈడీ, సిబిఐ దాడులు చేయడానికి వారిపై ఏమంత గొప్ప కేసులు లేవు.ఆ స్థాయి నాయకులు లేరు. కాంగ్రెస్ ను సూటిగా ఎదుర్కోవడానికి ఎన్ని మార్గాలు ఆలోచిం చినా, కాంగ్రెస్ లో చేరిన, చెరబోయే వారైనా సిబిఐ, ఈడీ రాడార్ ఫరీడిలో లేకపోవడంతో మోరో కొత్త ప్రయోగం చేయను న్నట్లు తెలుస్తుంది. బిజేపి స్వతంత్రంగా తెలంగాణలో వ్యవహరి ం చ డం లేదనే కారణంగానే ఇతర పార్టీల అసంతృప్త నాయలు లను ఆకర్షించలేకపోతున్నామనీఆపార్టీ నాయకులే వాపోతున్నారు.

### బిజేపి మీడియాకు దూరం ఉండాలనుకొంటుంది?

తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, ఆలోచనలు చేస్తున్నా అన్నీ బయట పడుతున్నాయని, బిజేపి నాయకుల ఆలోచనాలన్నీ ముందుగానే బయటి వారికి తెలిసిపోవడానికి కార్యాలయంలో ఉన్న మీడియానే కారమనే భావనలో కేంద్ర నాయకత్వం ఉందని తెలుస్తుంది. తెలంగాణ బిజేపి లో జరుగుతున్న వ్యక్తిగత స్థాయి, ప్రాధాన్యతలపై పోటీ పడుతున్న నాయకుల అంతర్గత విషయాలు, పార్టీలో జరుగుతున్న ప్రతి చిన్న విషయం బయటికి రావడం పట్ల కూడా కేంద్ర నాయకత్వం తీవ్రంగా అపరిగణించినట్లు తెలుస్తుంది. అందుకే వచ్చే నెలక్టోబర్ ల 1 వ తేదీ నుండి, నాంపల్లి బిజేపి కార్యాలయంలోక ఇమీడియా ను అనుమతించ వద్దని, వారికి ప్రత్యేకంగా, బొగ్గులా కుంట్లలో ఒక ప్రత్యేక బిజేపి మీడియా కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది.



### మళ్ళీ తెరపైకి డిల్లీ లిక్కర్ కేసు ?

అంతా సద్దుమనిగిందనుకొన్న డిల్లీ లిక్కర్ కేసును మళ్ళీ తెరపైకి తేవాలని బిజేపి ప్రయత్నిస్తుందని, ఈ సారి డిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్ లక్ష్యంగా కేసు నడపాలని ఈడీ, సిబిఐ లు ప్రణాళికలు రచిస్తున్నట్లు వార్తలను లీక్ చేస్తున్నారు. ఈ గుసాగుసలలో గతంలో ఈ కేసులో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి అరెస్ట్ అయిన వారిని అందరినీ అప్రూవర్ లుగా పేర్కొంటూ, అక్టోబర్ మొదటి వారంలో, లేదా దసరా లోగా కేజ్రీవాల్ తో పాటు భారత జాగృతి నాయకురాలు, తెలంగాణ ముఖ్యమంత్రి కూతురు కల్వకుంట్ల కవితను, కనీసం ఒక్క రోజైనా అరెస్ట్ చేసి, తన ప్రతాపం చూపాలని బిజేపి కేంద్ర నాయకత్వం అలోచిస్తున్నట్లు వినబడుతుంది.

### మధ్యప్రదేశ్ లో కేజ్రీవాల్ కట్టడికి యత్నం

మధ్యప్రదేశ్ లో బిజేపి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసందే. కానీ అక్కడ బిజేపి పరిస్థితులు ఏమాత్రం ఆశాజనకంగా లేవని సర్వేలు చెపుతున్నాయి. డిసెంబర్ లో జరిగే శాసన సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని మధ్యప్రదేశ్ లో అడ్డుకోవడానికి, ఈ డిల్లీ లిక్కర్ కేసు ను ఉపయోగించుకోవాలనే ప్రయత్నమే ఈ అరెస్టులకు కారణం కావచ్చు. ఇక తెలంగాణలో కాంగ్రెస్ ను అడ్డుకోవడం, బిజేపి పూర్వ పరాభవం తేవడానికి ఈ అరెస్టు లు ఉపయోగపడతాయానే ఆలోచనాలలో ఎంత నిజం ఉన్నా, తెలంగాణలో సద్దుకొందనుకొన్న గవర్నర్-ప్రభుత్వం మధ్య గొడవలు మళ్ళీ మొదలయ్యాయి. గవర్నర్ కోటాలో కెసిఆర్ నియమించాలనుకొన్న ఇద్దరు నాయకులను ఎమ్మెల్సీలు గానియమించకుండా, అభ్యంతరాలను వెల్లడించడం కూడా ఇందులోభాగమనే ప్రచారం మరో వారం రోజుల పాటు బిజేపి-భారతీయ రాష్ట్ర సమితి మధ్య మాటల యుద్ధం కొనసాగనుంది. ఇదంతా రాబోయే ఎన్నికల కొరకే అని ప్రజలు భావిస్తున్నారు.

prajamantalau daily pages (26-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/26/2023 4:59 AM Page 3



# ఇక అన్ని పాఠశాలల విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్



ప్రతిపాదిత మెనూ

| వారం | అందించే బ్రేక్‌ఫాస్ట్ |
|---|---|
| సోమవారం | గోధుమ రవ్వ ఉప్మా + చట్నీ |
| మంగళవారం | బియ్యం రవ్వ కిచిడీ + చట్నీ |
| బుధవారం | బొంబాయి రవ్వ ఉప్మా + సాంబార్ |
| గురువారం | రవ్వ పొంగల్ + సాంబార్ |
| శుక్రవారం | మిల్లెట్ రవ్వ కిచిడీ + సాంబార్ |
| శనివారం | గోధుమ రవ్వ కిచిడీ + సాంబార్ |

తరగతులవారీగా లబ్ధిదారులు

| | 1-5 తరగతులు | | 6-8 తరగతులు | | 9, 10 తరగతులు | | మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|---|
| యాజమాన్యం | స్కూళ్లు | విద్యార్థులు | స్కూళ్లు | విద్యార్థులు | స్కూళ్లు | విద్యార్థులు | స్కూళ్లు | విద్యార్థులు |
| ప్రభుత్వ, లోకల్‌బాడీ | 19,708 | 11,57,541 | 3,515 | 6,18,463 | 4,648 | 3,65,138 | 27,871 | 21,41,142 |
| ఎయిడెడ్ | 273 | 37,473 | 169 | 23,340 | 200 | 13,823 | 642 | 74,636 |
| మోడల్ స్కూళ్లు | 00 | 00 | 00 | 49,715 | 194 | 36,270 | 194 | 85,985 |
| మదర్సాలు | 55 | 2,493 | 45 | 1,491 | 00 | 54 | 100 | 4,038 |
| మొత్తం | 20,036 | 11,97,507 | 3,729 | 6,93,009 | 5,042 | 4,15,285 | 28,807 | 23,05,801 |

హైదరాబాద్, సెప్టెంబర్25 : సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కేవలం ప్రభుత్వ స్కూళ్లకే పరిమితం చేయకుండా, మాడల్ స్కూళ్లు, మదర్సాలు, ఎయిడెడ్ పాఠశాల్లోనూఅమలు చేసేందుకు విద్యా శాఖ కసరత్తు చేస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ స్కూళ్లు 642, మాడల్ స్కూళ్లు 194, మదర్సాలు 100 ఉన్నాయి. వీటిల్లో 1.50 లక్షలకు పైగా విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నది. విద్యార్థులకు ఇప్పటికే నాణ్యమైన విద్య నందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. మానవీయకోణంలో పోషకాహారాన్ని అందిం చేందుకు ఈ వినూత్న పథకా నికి శ్రీకారం చుట్టింది. ఉదయాన్నే విద్యార్థుల ఆకలి బాధలను తీర్చాలన్న సంకల్పంతో అల్పాహార పథకాన్ని అమలుచేయనున్నది. విద్యార్థుల చదువుల పట్ల ఏకాగ్రత పెంచటం, కూలి పనుల చేసుకునే తల్లిదండ్రులకు ఇబ్బంది కలగకూడదన్న ద్విముఖ వ్యూహంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నది. సన్నబియ్యం, రాగిజావ, మధ్యాహ్న భోజనం, కోడిగుడ్డు/అరటిపండు.. పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసుల సమయంలో స్నాక్స్‌ను అంద జేస్తుండగా, తాజాగా సుపోషణలో భాగంగా బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు చేయనున్నది. జీహెచ్ఎంసీ, సంగారెడ్డి సహా కొన్ని జిల్లాల పరిధిలోని బడుల్లో అక్షయపాత్ర సంస్థ ద్వారా బ్రేక్‌ఫాస్ట్‌ను అందజేస్తారు. మధ్యాహ్న భోజనాన్ని ఈ సంస్థే సమకూరుస్తుండగా, బ్రేక్‌ఫాస్ట్‌ను సమకూర్చే బాధ్యతలను ఇదే సంస్థకు అప్పగిస్తారు.మిగతా జిల్లాల్లో మధ్యాహ్న భోజనాన్ని వండే కుక్ కమ్ హెల్పర్లతో తయారు చేయిస్తారు.సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా బ్రేక్‌ఫాస్ట్‌ను పరిశుభ్రంగా వండటంపై శిక్షణనిస్తారు.బడి ప్రారంభానికి ముందే ఉదయం 9: 30 గంటలకు విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌ను వడ్డిస్తారు.

# బ్రిజ్‌భూషణ్‌కు బిగుస్తున్న ఉచ్చు



న్యూఢిల్లీ,సెప్టెంబర్25 : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధిం పుల కేసులో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌కు ఉచ్చు బిగుస్తున్నది. ఢిల్లీ పోలీసులు తాజా గా కోర్టుకు కీలక విషయాలు వెల్లడించారు. అవకాశం దొరికిన ప్రతిసారీ మహిళా రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడేవాడని పేర్కొన్నారు. వ్యతిరేకంగా అభియోగాలు నమోదు చేసేందుకు తగిన ఆధారాలను సేకరిం చినట్టు ఢిల్లీలోని హౌస్ అవెన్యూ కోర్టుకు వెల్లడించారు. మహిళా రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడిన పలు సందర్భాలను ఢిల్లీ పోలీసులు వివరించారు.ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు తజకిస్థాన్ వెళ్లిన మహిళా రెజ్లర్లలో ఒకరిని బ్రిజ్‌భూషణ్ తన గదికి పిలిపించుకొని బలవంతంగా కౌగలిం చుకున్నాడని, ఆమె ప్రతిఘటించడంతో ఓ తండ్రి స్థానంలో ఉన్న వ్యక్తిగా అలా చేశానని తప్పును కప్పిపు చ్చుకొనే ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. అలాగే ఓ మహిళా రెజ్లర్ చొక్కాను పైకెత్తి అసభ్యంగా పొట్టపై చేతితో తాకాడని వెల్లడించారు. భారత్ వెలుపల జరిగిన ఈ రెండు ఘటనలు తాను చేస్తున్న చర్యల పట్ల బ్రిజ్‌భూషణ్ పూర్తి అవగాహనతోనే ఉన్నాడన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఢిల్లీ పోలీసులు కోర్టుకు వివరించారు. ఈ ఘటనలు జరిగిన సమయంలో బాధితులు స్పందించారా లేదా అనేది ముఖ్యం కాదని, వారికి అన్యాయం జరిగిందని నొక్కిచెప్పారు. ఢిల్లీలోని డబ్ల్యూఎఫ్ఐ ఆఫీస్‌లో జరిగిన ఓ ఘటనను కూడా పోలీసులు ప్రస్తావించారు.లైంగిక ఆరోపణల విషయంలో ప్రభు త్వం నియమించిన కమిటీ బ్రిజ్‌భూషణ్‌కు క్లీన్‌చిట్ ఇవ్వలేదన్న విషయాన్ని ఢిల్లీ పోలీసులు గత విచారణ సందర్భంగా కోర్టుకు తెలిపారు. ఆరోపణలు రుజువు కావని లేదా అబద్ధమని కమిటీ ఇచ్చిన సిఫార్సుల్లో ఎక్కడా చెప్పలేదని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.

# దోపిడీ, హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ. 4 వేల జరిమాన..



జగిత్యాల సెప్టెంబర్ 25( ప్రజామంటలు): దోపిడీ, హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదుతో పాటు, రూ.4 వేల చొప్పున జరిమాన విధిస్తూ జిల్లా 1వ అదనపు సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లో కెళ్తే.. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి గ్రామంలో బిరుదుల హనుమక్క అనే వృద్ధురాలు 29-07-2021 రోజున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారనే సమాచారం మేరక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. బిరుదుల హనుమక్క అనే వృద్ధురాలు వెల్దుర్తి మరియు చుట్టుపక్కల గ్రామాల వారికి అప్పుగా డబ్బులు ఇస్తూ ఇలా ఇచ్చిన అప్పుల గురించి మరియు వాటికి గల వడ్డీల గురించి తీసుకున్న వారితో అడుగుతూ ఉండేది అప్పుగా డబ్బు తీసుకున్న వారి తో తరుచూ గొడవలు జరుగుతూ ఉండేవి అప్పు తీసుకున్న వ్యక్తులు బిరుదుల హనుమక్క ను చంపి ఉంటారని మృతురాలి కుమారుడు బిరుదుల లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు జగిత్యాలరూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన భూమారాజం అనే వ్యక్తి హనుమక్క దగ్గర అప్పు తీసుకున్నట్లుగా ఆ అప్పు విషయంలో వృద్ధురాలు హత్య చేసినట్లు హత్య చేసి తన దగ్గర ఉన్న బంగారం మరియు ప్రామిసరీ నోట్లను దొంగిలించినట్లుగా దర్యాప్తులో తేలడం జరిగింది. నిందితుడు అయన బొమ్మెన భూమరాజం ను అరెస్ట్ చేసి కోర్టులో చార్జింగ్ దాఖలు చేయగా పిపి మల్లేశం, కోర్టు మానిటరింగ్ అధికారి ఎస్సై రాజు నాయక్, కానిస్టేబుల్ కిరణ్, కోర్ట్ కానిస్టేబుల్ రామకృష్ణ పలువురు సాక్ష్యులను ప్రవేశపెట్టగా న్యాయమూర్తి, నిందితుడు అయిన బొమ్మెన భూమారాజం కు జీవిత ఖైదు తో పాటు, రూ.4 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని, క్షణికావేశంలో చేసిన నేరాలకైనా, శిక్షలు తప్పవని అందరూ గమనించాలని ఎస్పి సూచించారు. పై కేసులో నిందితుని కి జీవిత ఖైదు పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.



ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వినాయక మండపాలలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యం. నగేష్ ముదిరాజ్

# బాధితులను వెంటాడుతున్న కరోనా ..తీవ్ర అనారోగ్యాలు



లండన్, సెప్టెవబర్25 : కరోనా నుంచి కోలుకున్న వారు కొత్త కొత్త ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొంది కరోనా నుంచి బయటపడిన రోగుల. ఆరోగ్యం మెరుగయ్యాక..వారిలో అవయవాలు దెబ్బతింటున్నాయి. ఈ విషయాన్ని బ్రిటిష్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. యూకేలో వివిధ యూనివర్సిటీల సైంటిస్టులు కరోనా నుంచి కోలుకున్న వారిపై అధ్యయనం నిర్వహించారు. మొత్తం 259 మంది కరోనా బాధితులపై పరిశోధన చేశారు. ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యాక 5 నెలల తర్వాత వారి ఎంఆర్ఐ స్కానింగ్ రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సర్వేలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. లాంగ్ కోవిడ్‌తో శరీరంలోని కొన్ని ప్రధాన అవయవాలు క్రమంగా పనిచేయడం ఆగిపోతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. కరోనా నుంచి కోలుకున్న వారిలో ముఖ్యంగా ఊపిరితిత్తులు, మెదడు, మూత్రపిండాలకు లాంగ్ కోవిడ్ ముప్పు మూడు రెట్లు అధికంగా పొంచి ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. మనిషిపై దాడి చేసిన కరోనా వైరస్ తీవ్రతను బట్టి ముప్పు కూడా పెరుగుతున్నట్లు వెల్లడించారు. కరోనా సోకని వారితో పోలిస్తే కొవిడ్ సోకిన వారి శరీరంలోని ప్రధాన అవయవాల్లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించారు శాస్త్రవేత్తలు. అన్నింటికంటే ఊపరితిత్తులే అధికంగా ప్రభావితం అవుతున్నట్లు తేల్చారు. గుండె, కాలేయం ఏమాత్రం దెబ్బతినడం లేదని గమనించారు.

# సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఎయిర్ అంబులెన్సులు



(మొదటిపేజీ తరువాయి)

9 ఏళ్లలో వైద్య శాఖలో 22,600 పోస్టులు భర్తీ చేసుకున్నామని మంత్రి పేర్కొన్నారు. మరో 7291 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నది. ఇందులో 5204 స్టాఫ్ నర్స్ పరీక్ష పూర్తి అయ్యింది, వారంపది రోజుల్లో ఫలితాలు ఇస్తాం. 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు, 1931 ఓఖఊం ఫీమేల్ (అప్లికేషన్ స్టేజ్) పోస్టులు ఉన్నాయి. ఇవి కూడా పూర్తయితే పదేళ్లలోనే 30 వేల ఉద్యోగాలు వైద్య శాఖలో ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య శాఖ పదేళ్ల ప్రగతి నివేదిక విడుదల చేయడం సంతోషంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంలో, మా ప్రభుత్వం, మా వైద్యారోగ్య శాఖ పని తీరుకు నిదర్శనం ఈ నివేదిక. పదేళ్ల ప్రయాణాల్లో ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయ్యింది. అరవై ఏళ్లలో సాధ్యం కాని అద్భుతాలను దశాబ్ద కాలంలోనే ఆవిష్కరించింది. దీనికి కర్త, కర్మ, క్రియ అన్నీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని స్పష్టం చేశారు. 2014లో నీతి ఆయోగ్ ఆరోగ్య సూచీలో 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు 3వ ర్యాంకుకు చేరుకున్నాం. మొదటి స్థానానికి చేరడానికి అడుగులు వేస్తున్నాం. వైద్య సిబ్బంది సమిష్టి కృషివల్లే ఇది సాధ్యమైంది అని హరీశ్‌రావు తెలిపారు. ప్రజలకు మంచి సేవలు అందించడంలో, ప్రజల ప్రాణాలు కాపాడటంలో నిత్యం నిమగ్నమై కృషి చేస్తున్న మా వైద్యారోగ్య శాఖలోని ప్రతి ఒక్కరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే, నేడు సీఎం కేసీఆర్ పాలనలో పోదాం బిడ్డో సర్కారు దవాఖానకే అనేలా మార్పు జరిగిందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రమేస్తెనో, మాయ చేస్తెనో జరిగిన అద్భుతం కాదిది. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 12,364 కోట్ల బడ్జెట్ పెట్టుకున్నాం. ఒక్కొక్కరి వైద్యం పట్ల చేస్తున్న తలసరి ఖర్చు రూ. 3,532. దేశంలో మూడో స్థానం. తెలంగాణ వైద్యారోగ్య రంగం ఎటువంటి హెల్త్ ఎమర్జెన్సీని అయినా తట్టుకోవడానికి సర్వ సన్నద్ధంగా రూపొందింది. మొత్తం 50 వేల పడకలతో కరోనా కాదు దాని తాత వచ్చినా ఎదుర్కొనేలా సిద్దమైందని మంత్రి స్పష్టం చేశారు. 119 నియోజక వర్గాల్లో ఒక్కో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని మంత్రి తెలిపారు. అవయవ మార్పిడుల్లో దేశంలోనే తెలంగాణ భవిష్కరణలో ఉందని కేంద్రం ఇటీవలే చెప్పింది. ముఖ్యంగా నిమ్స్ ఆస్పత్రిలో ఆరు నెలల్లోనే 100 కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ అభినందనలు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 8వ ఫ్లోర్‌లో ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం అని మంత్రి పేర్కొన్నారు. ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో ప్రతినెల సగటున 8 మందికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ ఉచితంగా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో దేశ విదేశాల నుంచి వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో అవయవ మార్పిడులు చేసుకునేలా మారబోతున్నాయి. ఔషధాల అందుబాటు, పంపిణీ ప్రక్రియలో తెలంగాణ గతంలో మూడో స్థానంలో ఉండేది. త్వరలో రెండో స్థానంలోకి చేరబోతుంది. కొత్తగా ఫార్మసిస్టులు చేరికతో మొదటి స్థానానికి చేరుకుంటుందని ఆశిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. నిమ్స్‌లో ఈరోజు నుంచి వారం రోజులపాటు బ్రిటన్‌కు చెందిన వైద్యుల బృందం ఉచితంగా చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా బ్రిటన్ బృందానికి నేతృత్వం వహిస్తున్న డాక్టర్ అరున్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు దీవెనలు ఉన్నంతకాలం వైద్య ఆరోగ్య శాఖను మరింత ముందుకు తీసుకుపోతాం. పీహెచ్‌సీ స్థాయి నుంచి అన్ని స్థాయి దవాఖానాల్లో ప్రగతి నివేదికను ప్రదర్శించాలని అధికారులకు సూచించాం. మా రిపోర్టును చూసే ప్రజలంతా ఆశీర్వదించండి. మరింత ఉత్సాహంతో సేవలు అందిస్తాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మూసీ పరిరక్షణకు కీలక అడుగు

(మొదటిపేజీ తరువాయి)

2020లో వరదలు వచ్చినప్పుడు ఇక్కడ చాలా ఇబ్బందులు వచ్చాయని గుర్తు చేశారు. కరోనా కారణంగా కొన్ని పనులను చేయలేకపోయామని అన్నారు. 100 శాతం మురుగు నీటిని శుద్ధి చేయాలని ఎస్టీపీలను నిర్మిస్తున్నామని చెప్పారు. దుర్గం చెరువుపై నిర్మించిన వంతెన కంటే.. అందమైన వంతెనలను నిర్మిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. గోదావరి జలాలతో గండిపేట చెరువును నింపుతామని కేటీఆర్ పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధిని సాధించామని చెప్పారు. ఇప్పటికే 30,000 డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేసుకున్నామని అన్నారు. త్వరలోనే మరో 40,000ల ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్?యాదవ్?, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్?, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీహెచ్?ఎంసీ కమిషనర్? రోనాల్డ్?రోస్, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగానే కేటీఆర్ దుర్గంచెరువు వద్ద ఎస్టీపీని, మ్యూజికల్ ఫౌంటెన్‌ను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం హుస్సేన్ సాగర్?లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటేన్ నగరవాసులకు కనువిందు చేస్తుండగా.. మాదాపూర్ దుర్గం చెరువులో కూడా అధికారులు మరో ఫౌంటేన్?ను ఏర్పాటు చేశారు. 40 మీటర్ల పొడవు, 10 మీటర్ల వెడల్పుతో ఏర్పాటు చేసిన ఈ ఫౌంటేన్?ను కేటీఆర్? ప్రారంభించనున్నారు. కేబుల్ వంతెనకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేశారు. ఈ ఫౌంటేన్ ప్రారంభమైతే దుర్గం చెరువు వద్ద పర్యాటకులకు కనువిందు కానుంది.


# కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్

హైదరాబాద్,సెప్టెంబర్25 : యూజీ ఆయుష్ వైద్య కోర్సులో ప్రవేశాలకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం నేడు ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీయూఎంఎస్, బీఎన్ వైఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతూ యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది.కాళోజీ హెల్త్ యూనివర్సిటీ : యూజీ ఆయుష్ వైద్య కోర్సులో ప్రవేశాలకు కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం నేడు ప్రకటన జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆయుష్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీయూఎంఎస్, బీఎన్ వైఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతూ యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. నీట్ 2023లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీ ఉదయం 8 గంటల నుంచి వచ్చే నెల 2వ తేదీ రాత్రి 8 గంటల వరకు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారు సూచించారు. నిర్దేశిత దరఖాస్తులు పూర్తి చేయడంతో పాటు అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

# 65 ఏళ్లు దాటిన కడెం ప్రాజెక్టు భద్రమా? కాదా?

- పురాతన కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు స్పిల్‌వేను కొత్తగా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది
- పగుళ్లు ఏర్పడడంతో కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు ఆందోళన

హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-25) : నిర్మల్ జిల్లాలోని పురాతన కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు స్పిల్‌వేను కొత్తగా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు పియర్స్‌కు పగుళ్లు ఏర్పడడంతో కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు ఆందోళన వ్య క్తం చేశారు. కొత్తగా నిర్మించాలని సిఫార్సు చేయడంతో రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ఆ దిశగా చర్య లు చేపట్టింది. నిర్మల్ జిల్లా పె ద్దూరు మండలంలో కడెం నదిపై 1949లో డ్యాం నిర్మాణాన్ని ప్రారంభించగా 1958లో ప్రారంభమైంది. ఆ తర్వాత ఏడాదిలోనే డిజైన్ డిశ్చార్జి కన్నా ఎక్కువగా వరద రావడంతో అప్పటికే ఉన్న గేట్లకు అదనంగా మరో 9 గేట్లు అమర్చారు. మొత్తంగా 18గేట్లతో 1969లో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 3 లక్షల క్యూసెక్కులు కాగా, నిరుడు ఏకంగా 5.20 లక్షల క్యూసెక్కుల వరద ముంచెత్తడంతో కొంత బుంగపడింది. ఈ ఏడాది కూడా డిశ్చార్జి సామర్థ్యానికి మించి 3.20 లక్షల క్యూసెక్కుల వరద ప్రాజెక్టును ముంచెత్తింది. దీనికితోడు కడెం ప్రాజెక్టు నీటి నిల్వసామర్థ్యం కూడా పూర్తిగా తగ్గిపోయింది. ప్రస్తుతం నిల్వ సామర్థ్యం 7.60 టీఎంసీలు కాగా, నికరంగా 4.60 టీఎంసీలను వినియోగించు కునే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో 65 ఏళ్లు దాటిన కడెం ప్రాజెక్టు భద్రమా? కాదా? అనే అంశంపై అధ్యయనం చేసేందుకు ఇటీవల కేంద్ర డ్యాం సేఫ్టీ నిపుణుడు ఏబీ పాండ్యా ఆధ్వర్యంలో కేంద్ర అధికార బృందం, నిపుణులు, డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ అధికారులు ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు మ్యాప్‌ను, రెండేళ్ల కాలంగా జరిగిన నష్టానికి సంబంధించిన ఫొటోలను, డ్యాం 18 వరదగేట్లు, కాలువ పరిస్థితులు, ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో, గేట్ల కౌంటర్ వెయిట్లు, రూప్స్, అదనపు స్పిల్‌వే సామర్థ్యం, గేట్ల విడుదల రూపకల్పన, లోడ్ డిశ్చార్జ్ తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. సమగ్ర ఆనకట్ట భద్రత, గేట్లకు సంబంధించిన సమస్యలపై అధికారులతో చర్చించారు. డ్యాం రక్షణకు చేపట్టాల్సిన చర్యలపై పలు సిఫారసులు చేశారు. అందుకు సంబంధించిన తుది నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. కడెం ప్రాజెక్టు ప్రధాన స్పిల్ వేను పునర్నిర్మించాలని కేంద్ర డ్యాం సేఫ్టీ అధికార బృందం సూచించిం ది. ప్రాజెక్టు పియర్స్‌కు పగుళ్లు వాటిల్లాయని, ఇక ఎంతమాత్రమూ పనిచేయబోదని తన నివేదికలో వెల్లడించింది. వరదలో కొట్టుకొచ్చిన భారీ దుంగలు తగిలి గేట్లు సైతం దెబ్బతిన్నట్టుగా పేర్కొంది. వరద సామర్థ్యానికి అనుగుణంగా ఔట్‌ఫ్లో కోసం అదనపు వెయిట్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. డ్యాం కరకట్లను మరింత బలోపేతం చేయాలని కూడా అభిప్రాయపడింది. కడెం డ్యాంకు ఎంత వరద వస్తున్నది అనేది అంచనా వేసేందుకు క్యాచ్‌మెంట్ ఏరియాలో అవసరమైన గేజ్ మీటర్లను ఏర్పాటు చేయాలని సూచించింది. ఇప్పటికే ఇరిగేషన్ ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ విభాగం ఈ ఏడాదికి సంబంధించి 39 పనులకు ఆమోదం తెలిపింది. తాజాగా మరో రూ.39కోట్ల అంచనా వ్యయంతో మరో 56 పనులు చేపట్టేందుకు ఇటీవల నిర్వహించిన ఓఅండ్ఎం కమిటీ ఆమోదం తెలిపింది. అందులో ప్రధానంగా ఈ ఏడాది సంభవించిన అసాధారణ వరదలతో దెబ్బతిన్న తూములు, చెరువు కట్టల మరమ్మతు పనులు ఉన్నాయి. అవికాకుండా దిండి, నిజాంసాగర్,నాగార్జునసాగర్‌కాలువల్లోజంగిల్ కటింగ్, హెడ్‌రెగ్యులరీల మరమ్మతులు, 10 ఐడీసీ స్కీములు కూడా ఉన్నాయి



(మొదటి పేజీ తరువాయి)

## 5 రోజులే గడువు

వరకూ (సోమవారం నుంచి బుధవారం) బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి. ఇక 28వ తేదీన గురువారం నాడు బ్యాంకులకు సెలవు. అనంతరం 29, 30 తేదీల్లో బ్యాంకులు పనిచేస్తాయి. ఈ నాలుగు రోజుల్లోనే మీ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు వీలు ఉంటుంది. అందుకని వినియోగదారులు బ్యాంకు పనివేళలను తెలుసుకొని 2వేల రూపాయల నోట్లతో వెళ్తే మంచిది. మరోవైపు పెద్ద నోట్ల మార్పిడికి పెట్టిన డెడ్‌లైన్‌ను ఆర్బీఐ పొడగించే అవకాశం ఉందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబరు చివర్లో సెలవుల నేపథ్యంలో రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు ఇంకో రెండువారాల గడువు ఇచ్చే అవకావం ఉందని అంచాన వేస్తున్నారు. అయితే, ఈ విషయంలో ఆర్బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మే 19న రూ. 2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు సెంట్రల్ బ్యాంక్ ప్రకటించింది. అయితే ఈ నోట్లను ఖాతాల్లో డిపాజిట్ చేయడానికి లేదా వాటిని బ్యాంకుల్లో మార్చుకోవడానికి సెప్టెంబర్ 30 వరకు ప్రజలకు సమయం ఇచ్చింది. దీంతో ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను ఇప్పటికే మార్చుకున్నారు. బ్యాంకుల నుండి అందిన డేటా ప్రకారం, సెప్టెంబరు 1 నాటికే రూ.3.32 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లు ఆర్‌బీఐ వద్దకు చేరాయి. దీంతో దేశంలో చలామణిలోకి పంపిన రూ.2వేల నోట్లలో 93 శాతం తిరిగి వచ్చేసినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే వెల్లడించింది.

## మహిళా బిల్లుపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

నిర్వహించిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై తీర్మానం చేసింది. ఆ కాపీని కేంద్రానికి పంపించింది. అనంతరం నిర్వహించిన అన్ని సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చించింది. పార్టీ ఎంపీలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయగా, మహిళా బిల్లుపై పార్లమెంట్‌లో ఎంపీలు గళమెత్తారు. బిల్లును ప్రవేశపెట్టాలని ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ లేఖ కూడా రాశారు. ఈ బిల్లు కోసం బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత దేశవ్యాప్త ఉద్యమం చేపట్టారు. ఈ ఏడాది మహిళా దినోత్సవం రోజున ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేసి, రాజకీయ పార్టీలతోపాటు స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల మద్దతు కూడగట్టారు. తేలాగే, రాజకీయాల్లో అతివలను అందలం ఎక్కించే బిల్లుకు ఓటేయకుండా టికెట్ల పంచాయితీలకోసం ముగ్గురు టీకాంగ్రెస్ ఎంపీలు బయటకు జారుకోవడంపై తెలంగాణ మహిళలు భగ్గుమంటున్నారు.చరిత్రాత్మకమైన మహిళా బిల్లుపై లోక్‌సభలో ఓటింగ్ నడుస్తుండగా టీకాంగ్రెస్‌కు చెందిన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బయటకు జారుకున్నారని, బిల్లుకు ఓటేయకుండా వెళ్లిపోయారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ మహిళలకు కాంగ్రెస్ ఎంపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఖండించారు. ట్రాఫిక్ సమస్యతో తాను పార్లమెంట్‌కు చేరుకోలేకపో యానని చెప్పారు. అయితే, మహిళా రిజర్వేషన్ బిల్లు ఓటింగ్ సమయంలో 60మందికిపైగా బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో లేరని తెలిపారు. కంద్రంలోని బీజేపీ సర్కారుపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఎట్టకేలకు కేంద్రంలోని బీజేపీ సర్కారు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీలందరూ ఓటు వేసి, తమ చిత్తశుద్ధిని చాటుకొన్నారు. చరిత్రాత్మకమైన మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంలో తమవంతు పాత్ర పోషించారు. బిల్లు ఆమోదం పొందగానే తెలంగాణలో, ఎమ్మెల్సీ కవిత ఇంటివద్ద మిన్నంటిన మహిళల సంబురాలే అతివల అభ్యున్నతిపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.

prajamantalau daily pages (26-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/26/2023 4:59 AM Page 4



# రాజకీయ అవినీతికి కళ్లెం వేసేదెలా !

ఇప్పుడంతా చంద్రబాబు అరెస్ట్ గోలే. ఆయన అరెస్ట్‌ను చాలామంది వ్యతిరేకిస్తున్నారు. ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారు. అరెస్ట్ చేసిన తీరును ఖండిస్తున్నారు. ఆయన ఉమ్మడి ఎపిని తరవాత విభజిత ఎపిని అభివృద్ధి చేసిన మహానాయకుడిగా చూస్తున్నారు. జగన్‌ను కేవలం కక్షసాధింపు నేతగా ఈసడించు కుంటున్నారు. అయితే ఈ రెండూ కరెక్టే. ఎందుకంటే అభివృద్ధి అనేది పాలకపక్షం ప్రధాన కర్తవ్యం. ఎవరు అధికారంలోకి వచ్చినా ప్రజల సంక్షేమ కోరి పనిచేయాలి. అలా చేయని పార్టీని, వ్యక్తులను రాజకీయాలకు దూరం చేయాలి. చంద్రబాబు ఎంతమేర అభివృద్ధి చేస్తే..అంతమేరకు ప్రజలు ఆయనపట్ల అభిమానం చూపాల్సిందే. అది చంద్రబాబు కావచ్చు...జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అభివృద్ధి చేస్తూ ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పాలన చేయాల్సిందే. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఒకవేళ అక్రమాలు చేసినా.. అక్రమ సంపాదనలకు పాల్పడ్డా ఎవరినైనా శిక్షించాల్సిందే. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. చంద్రబాబు అరెస్ట్‌తో కొంపలు కూలిపోలేదు. ఆయన ఒకవేళ అక్రమాలకు పాల్పడకుండా ఉంటే.. విచారణ ఎదుర్కొని తిరిగి వస్తారు. నాలుగు దశాబ్దాలుగా బలంగా పాతుకుపోయిన తెలుగుదేశంని స్వర్గీయ ఎన్టీరామారావు స్థాపించారు. ఆయన బతికుండగానే చంద్రబాబు ఆయన నుంచి పార్టీని లాక్కున్నారు. ఆయనను పదవీచ్యుతిడిని చేశారు. ఇది జగమెరిగిన వర్తమాన చరిత్ర. దీనిని ఇప్పుడు గగ్గోలు పెడుతున్న వారు కాదని అనగలరా చెప్పాలి. ఈ నలభై ఏళ్లలో ఆ పార్టీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని నిలబడినా.. చంద్రాబాబు పార్టీని తన ఖాతాలో వేసుకున్న విషయాన్ని కాదనగలరా అన్నది చెప్పాలి. ఎన్టీర్‌కు వెన్నుపోటు పొడిచన విషయంలో రకరకాల భాష్యాలు చెప్పినా..చరిత్రను కాదనలేం. తెలంగాణలో ఆ పార్టీకి ఆదరణ తగ్గినా, ఎన్టీఆర్ పుణ్యమా అని తెలుగుదేశం పార్టీకి ఇంకా ప్రజల్లో ఎంతో కొంత ఆదరణ ఉంది. ఆ ఓటు బ్యాంకును కొట్టేసేందుకు తెలంగాణకు చెందిన కొందరు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు తెలుగుదేశం అధినేత అక్రమ అరెస్టును పోటీపడి ఖండిస్తున్నారే తప్పు..చంద్రబాబు తప్పులను వెనకేసుకు రావడం లేదు. ఈ విషయంలో ప్రజలకు కూడా నిజాలు తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన ప్రతిపక్షంగా ఆ పార్టీ బలపడుతూ, వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తుందన్న భావన ప్రజల్లో ఏర్పడింది. ఇదంతా కూడా సిఎం జగన్ అసమర్థ పాలన కారణంగానే అని చెప్పుకోవాలి. జగన్ కేవలం డబ్బుల పందేరం చేస్తూ రాజధాని లేని రాజ్యంగా సాగదీస్తున్నారు. ఆయన కూడా అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్నారు. ఇది కూడా కాదనలేని విషయం. అక్రమ కేసులలో చంద్రబాబును, ఆయన కుమారుడు లోకేశ్‌ను అరెస్ట్ చేసి ఎన్నికల వరకు నిర్బంధిస్తే తమకు తిరుగుండదని జగన్ భావిస్తూ ఉండవచ్చు. కానీ ప్రజలు చాలా తెలివిగల వారు. ఎప్పుడు ఎవరికి పట్టం కట్టాలో కడతారు. తెలుగుదేశం పార్టీ బలహీనపడి పోతుందని జగన్ భావిస్తే అంతకన్నా మూర్ఖత్వం ఉండదు. నిజంగానే చంద్రబాబు అవినీతి చేసివుంటే పద్దతిగా అరెస్ట్ చేసి, కేసులపై నిగ్గు తేల్చాలి. రాజకీయాల జోలికి పోరాదు. అప్పుడే జగన్ చర్యలను ప్రజలు కూడా నమ్ముతారు. ఎన్నికల ముందు చంద్రబాబును అరెస్ట్ చేయించడం ద్వారా సిఎం జగన్ తప్పు చేశారని కొందరు రాజకీయవాదులు అంటున్నా...జగన్ లెక్కలు వేరుగా ఉండివుంటాయి. ఆయన ఇవన్నీ ఆలోచించే, తన రాజకీయ మనుగడ కోసం ఇలా చేసివుంటారు. జగన్ ఎత్తుగడలు నిజమే అయితే ప్రజలు రాజకీయంగా ఎలాంటి బుద్ధి చెప్పాలో అలాగే చెబుతారు. తన రాజకీయ క్రీడ కోసం చంద్రబాబును అరెస్ట్ చేస్తే...టిడిపి అధికారంలోకి వచ్చాక మళ్లీ ఇలాంటి అరెస్ట్‌లే ఉంటాయి. స్కిల్ కేసులో ఏమి జరిగింద న్నది ముఖ్యం. ఈ వ్యవహారంలో నిజంగానే అవినీతి జరిగితే ప్రజలకు తెలియచేయాలి. ఇప్పటివరకు అలాంటి ప్రయత్నమే జరగలేదు. అందుకే చాలామంది చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నారు. నిరసిస్తున్నారు. ఇంతకాలంగా చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని ఆరోపిస్తూ వచ్చిన జగన్, ఆయన బృందం ఇప్పుడు తాము కూడా అదే పని చేస్తున్నట్టుగా తెలుసుకుంటే మంచిది. అధికారం ఉందికదా అని కక్షపూరిత రాజకీయాలకు పాల్పడరాదు. అందుకే చంద్రబాబు అరెస్టు జరిగిన తీరు పట్ల రాజకీయ పరిశీలకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కూడా మద్దతుగా రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపు తున్నారు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుతున్న నేతలు అధికారం అడ్డం పెట్టుకుని చేస్తున్న విన్యాసాలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కులం, మతం పేరిట ఓటు బ్యాంకును సృష్టించుకుని చేస్తున్న రాజకీయ క్రీడకు ప్రజలు బలి కావద్దు. వారి క్రీడలో పాలుపంచు కోరాదు. జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల పేరిట ప్రజలకు డబ్బు పంచుతూ ఓటు బ్యాంకును విస్తరించుకున్నారు. అభివృద్ధి పనులు పక్కకు పోయాయి. రాజధాని లేకుండా విశాఖ అంటూ.. మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. ఈ కారణంగానే నిరసనలు వ్యక్తంచేస్తున్న వారితో గానీ, ప్రస్తుత ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న వర్గాల అభిప్రాయాలను గానీ పట్టించుకోవడం లేదు. లోకేశ్‌ను కూడా త్వరలో అరెస్టు చేయవచ్చన్న ప్రచారం కూడా సాగుతోంది. నిజానికి స్కిల్ వ్యవహారాన్ని ముందుగా నిగ్గు తేల్చాలి. అవినీతి జరిగితే చర్యలు తీసుకోవాలి. అలా కాకుండా కక్షసాధింపుగా ముందే అరెస్ట్‌లు చేసి రాజకీయ క్రీడను ప్రదర్శించడం ద్వారా జగన్ తప్పు చేశారనే చెప్పాలి. నిజానికి రాజకయీ అవినీతికి పాల్పడుతున్న నేతలపై కేసులు పెట్టి, త్వరగా శిక్షలు పడేలా మన వ్యస్థలో మార్పులు రావాలి. అప్పుడే ప్రజలకు మేలు జరగగలదు.

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

## సెప్టెంబర్ 26...బంకుపల్లె మల్లయ్యశాస్త్రి వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ్వ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృస్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు.ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు.

మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు.



మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు.

మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు.1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# లాభం తృప్తి పడటం లోనే!



ఒక గ్రామంలో కుక్క, పిల్లి రెండు స్నేహముగా ఉండేవి. కుక్క ప్రతిరోజు బజారుకు వెళ్లి అక్కడ దొరికే మాంసపు ముక్కలను తిని కడుపు నింపుకొనేది, పిల్లి ఇంటిలోనే ఉండి కనబడిన ఎలుకలను వేటాడి తినేది. ఒకరోజు కుక్క పిల్లితో ఇలా అంది," ప్రతిరోజు ఎలుకలను నీవు వేటాడుతున్నావు, ఆ మాటకొస్తే వేట నా స్వభావం కదా! నేను మాత్రం ఏ రోజు కూడా వేటాడలేదు. బజారులో దొరికే మాంసపు ముక్కలు తిని వస్తున్నాను. నీవు మాత్రము మ్యావ్ మ్యావ్ అని అరుస్తూ యజమానుల చేత పెరుగన్నము తింటున్నావు, సమయం దొరికినప్పుడు వేటాడుతున్నావు. నేను అరచిన పెట్టువారు లేరు. వేటాడుటకు వీలు లేదు,, దొరికింది తిని ఊరుకోవాలి. నేను భౌ భౌ అని మొరిగిన నన్ను రాళ్లతో కొట్టే వారు కలరు.

అన్నము పెట్టేవారు లేరు. మనము మంచి స్నేహితులము కావున నీవు నాకు ఒక సహాయం చేయవా! నీవు మార్కెట్ కిట్క వెళ్లి మాంసము ముక్కలు తిను. నేను ఇంటిలోనే ఉండి ఎలుకలను వేటాడి తింటాను. అలాగైనా వేటాడు అవకాశము కొన్ని రోజులు నాకు కలుగు చేయవా?. అలా కుక్క పిల్లి మాట్లాడుకుని పనులు మార్చుకున్నాయి. ఆ రోజు నుండి పిల్లి బజారుకు వెళ్ళేది. కుక్క ఇంట్లోనే ఉండేది. బజారుకు వెళ్లిన పిల్లి తన స్వభావం ప్రకారము ప్రక్కన దాగి ఉండి మాంసపు ముక్క మీదకు ఎగిరి దుమికి నోట కరుచుకుంది. ప్రతిరోజు కదలిక కనిపించకుండా అక్కడే ఉంటూ పడిన ముక్క ను సమయము చూసి ఎవరికీ తెలియకుండా తినేది. కావున దానిని ఎవరూ పట్టించుకోలేదు. ఆరోజు పిల్లి ఎగిరి దుమకడము వల్ల అక్కడున్న వారందరూ గమనించి దానిని తన్ని తరిమేశారు.

ఇంటిలో కుక్క ఎముకల కోసం పొంచి ఉండి, ఎలుక కనిపించే సరికి దాని మీదికి ఎగరబోయి దొంతుకుండలను క్రిందకు నెట్టి త్రోసింది. క్రింద పడిన కుండలు పగిలిపోయాయి. ప్రతిరోజు పిల్లి ఎలుకలను పట్టిన ఏ కుండను పగలగొట్టక అతి లాఘవంగా పట్టుకునేది.. కావున దానిని గురించి ఇంటిలోని వారు పట్టించుకునేవారు కాదు. ఆ దినమున కుండలు పగిలిపోవడంతో కుక్కను తన్ని తరిమారు. తన్నులు తిన్న కుక్క, పిల్లి ఒకచోట చేరి తాము తిన్న తన్నులను ఒకరికొకరు చెప్పుకున్నారు.ఇక మీదట ఎవరి స్థానంలో వారు ఉండి, ఎవరు పని వారు చేసుకోవడం మంచిదనుకున్నాయి. భూమి మీద ఎవరికి ఏ పని ఉంటుందో దానిని చేసుకొని దొరికిన లాభంతో తృప్తిగా ఉంటేనే మంచిది.

**కథలో నీతి... ఎవరు పని వారే చేయాలి....!**

**-బల్ల కృష్ణవేణి, పలాస.**


# ఫార్మసీతో ఆరోగ్య వ్యవస్థలు బలోపేతం



డాక్టర్ రాపోలు సత్యనారాయణ
ఫోన్: 9440163211

ఔషధ సంబంధ సమస్త విజ్ఞానాన్ని ఫార్మసీ అంటరు. ఔషధశాలను కూడా ఫార్మసీ అని వ్యవహరిస్తరు. ఫార్మసీయే వైద్య రంగానికి, ఆరోగ్య వ్యవస్థలకు మూలాధారం. కోవిడ్ 19 మహామారి ప్రబలినప్పుడు ఈ విషయం మరింత రుజువైంది. ఔషధాలు, అనుబంధ వస్తువులు, వాక్సిన్ పరిశోధన, ఉత్పత్తి, పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బయటి రోగులు, వైద్యశాలలో చేరిన రోగులకు చికిత్సలో తోడ్పాటు, టీకాలు వేయుట ఇట్లా అన్నింటా తామై ఎక్కడా ఏ లోటూ రాకుండా చూస్తూ ప్రజల ప్రాణాలు పరిరక్షించిన ఫార్మసిస్ట్ ల సేవలు అమోఘం.


అందుకే ఇంటర్నేషనల్ ఫార్మస్యూటికల్ ఫెడరేషన్ (ఎఫ్ ఐ పి) 2023 సంవత్సరానికి "ఫార్మసీ స్ట్రెంగ్తెనింగ్ హెల్త్ సిస్టమ్స్" అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఏటా సెప్టెంబర్ 25 న జరుపుకొనే ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవంను 2020 సంవత్సరం నుండి వారం పాటు పొడిగించి ప్రపంచ ఫార్మసిస్ట్ సప్తాహంగా పాటించాలని పిలుపు నిచ్చింది. కేవలం ఔషధాలు పొందటమే కాదు, ఔషధ వినియోగానికి సంబంధించిన లోతైన విషయాలను, ఆరోగ్య సంబంధ అనేక అంశాలను ఫార్మసిస్ట్ ల వద్ద తెలిసికొన వచ్చు. "ఆస్క్ యువర్ ఫార్మసిస్ట్" అనే ఆలోచనా విధానాన్ని కూడా ఎఫ్ ఐ పి ప్రేరేపిస్తున్నది. ఫార్మసిస్ట్ లు అంటే భవిష్యత్తులో ప్రజారోగ్య అవసరాలు తీర్చగల ప్రజ్ఞాశాలి పరిష్కర్తలు అనే చైతన్యాన్ని పెంపొందిస్తున్నది. ప్రాథమిక ఆరోగ్య సేవలకు మొదట అందుబాటులో ఉండేది ఫార్మసిస్ట్ లే! అభివృద్ధి చెందిన అమేరికా వంటి దేశాలలో మారుమూల మూలవాసులకు పూర్తి స్థాయి వైద్యం ఫార్మసిస్ట్ ల ద్వారానే అందుతున్నది. అమేరికాలో మూలవాసులను ఇండియన్స్ అంటరు. యూ ఎస్ ఏ ప్రభుత్వ ఆరోగ్య శాఖలోని ఇండియన్ హెల్త్ సర్వీస్ (ఐ ఎచ్ ఎస్) ఆధ్వర్యంలో నడిచే డిస్పెన్సరీలలో ప్రజల ఆరోగ్య అవసరాలన్నీ తీర్చుతున్నది ఫార్మసిస్ట్ లే! పట్టణ ప్రాంతాలలోనూ ప్రథమ చికిత్సకు ఫార్మసిస్ట్ లే ఆధారం. దీర్ఘ వ్యాధుల నిర్వహణ, వృద్ధుల కేంద్రాలు, వైద్యశాలలలో సెకండరీ ప్రిస్క్రైబర్స్ గా గుర్తింపు లభిస్తున్నది. భారతదేశంలోనూ ఇంతే స్థాయి సేవలు అందిస్తున్న ఫార్మసిస్ట్ లకు సరియైన గుర్తింపు లేదు. మెడికల్ ప్రాక్టిషనర్ లకు సహాయకులు లేదా వారి సూచనల మేరకు ఔషధాలు ఇచ్చే




వ్యక్తులు అని మాత్రమే భావిస్తున్నరు. ఆరోగ్య శాఖ పూర్తిగా మెడికల్ ప్రాక్టిషనర్ ల గుత్తాధిపత్యంలో నడుస్తున్నది. ఉన్నతాధికారులు, ప్రభుత్వాధినేతలు వారు చెప్పిందే వేదంగా అనుసరిస్తున్నరు. ఫార్మసిస్ట్ లను ద్వితీయశ్రేణి పౌరులుగా చూస్తున్నరు. నిజానికి ఫార్మసిస్ట్ లు మెడికల్ ప్రాక్టిషనర్స్ కు వివేచనాయుత సహచరులు. ప్రతిదానికి అమేరికా నమూనాను ఆదర్శంగా భావించే మనవారు ఫార్మసిస్ట్ ల విషయంలో సంకుచితత్వం ప్రదర్శిస్తున్నరు. కనుక ముందు, ఆరోగ్య శాఖలో సంస్కరణలు అవసరం. ఫార్మసిస్ట్ క్యాడర్ ను బలోపేతం చేయాలె. అన్ని వైద్యశాలలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్స్ నెలకొల్పాలె. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ముగ్గురు ఫార్మసిస్ట్ లను నియమించాలె. ఔషధాలు ఉన్న అన్ని చోట్లా ఫార్మసిస్ట్ లు ఉండాలె. ఫార్మసిస్ట్ లను మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ గా నియమించాలె. ఫార్మసిస్ట్ లకు ఆర్థిక సహకారం అందించి సొంత పరిశ్రమ, ఫార్మసీ పెట్టుకొనటానికి చేయూత అందించాలె. కమ్యూనిటీ ఫార్మసీలలో సహాయకులుగా ఫార్మసిస్ట్ లనే చేర్చుకొని ప్రొఫెషనలైజ్ చేయాలె. కమ్యూనిటీ ఫార్మసీ లను ఫార్మస్యూటికల్ కేర్, హెల్త్ స్క్రీనింగ్ సెంటర్స్, ప్రైమరీ కేర్ సెంటర్స్, వాక్సినేషన్ సెంటర్స్ గా సేవలను వ్యాప్తం చేయాలె. ఔషధాల ఉత్పత్తి, పరిశోధనలు జరిగే సంస్థలలో ఫార్మసిస్ట్ ల పర్యవేక్షణ ఉండాలె. ఫార్మసీ విద్యను సమాజ అవసరానుగుణంగా అభివృద్ధి పరచాలె. అమేరికాలో వలె ఫార్మ్ డి / ఎం పి ఎచ్ జమిలి కోర్స్ లు, క్లినికల్ స్పెషాలిటీ కోర్స్ లు ప్రవేశ పెట్టాలె. నిరంతర ఫార్మసీ విద్యా కార్యక్రమాలను విస్తృత పరచాలె. ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వ రంగ ఫార్మసీ పరిశ్రమలు నెలకొల్పాలె. తద్వారా వైద్యశాలలకు తక్కువ వ్యయంతో ఔషధాలు అందుతయి. ఫూడ్ అండ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ను ఏకీకృతం చేయాలె. ఫార్మసీ చట్టం ఆధారంగా ఇతర చట్టాలలోని లొసుగులను సవరించాలె. చట్టబద్ధమైన ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పి సి ఐ), వృత్తిపరమైన ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐ పి ఏ) సంస్థల సలహాలను ఆరోగ్య శాఖ ప్రామా ణికంగా స్వీకరించాలె. ఫార్మసీ పటిష్టతయే ఆరోగ్య వ్యవస్థల పటిష్టతకు పునాది కాగలదు.

**(వ్యాసకర్త ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు)**

# నగదు పోయిందా..ఐతే ఇలా చేయండి




న్యూఢిల్లీ, సెప్టెంబర్25 : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ (యూపీఐ) రాకతో దేశంలో డిజిటల్ లావాదేవీల విప్లవం మొదలైంది. దీని ద్వారా సౌకర్యవంతమైన, వేగవంతమైన చెల్లింపులు, నగదు బదిలీకి వీలు కలిగింది. అయితే అప్పుడప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లతో ఈ యూపీఐ లావాదేవీల్లోనూ ఇబ్బందిపడుతుంటాం. ముఖ్యంగా ఒకరికి బదులుగా మరొకరికి నగదును బదిలీ చేయడం, యూపీఐ ఐడీ, మొబైల్ నంబర్స్ తప్పుగా టైప్ చేసి డబ్బు పంపడం, ఇతరత్రా అనధికారిక పేమెంట్స్ ద్వారా నష్టపోవడం వంటివి జరుగుతున్నాయి. ఇలాంటప్పుడు సదరు యూపీఐ లావాదేవీని వెనక్కి తీసుకోవడానికి బాధితులు, నష్టపోయినవారు ఏం చేయాలో చూద్దాం.నిజానికి క్షణంలో పూర్తయ్యే ఈ యూపీఐ లావాదేవీల్లో ఒక్కసారి నగదు బదిలీ అయిపోతే దాన్ని వెనక్కి తీసుకోవడం చాలా కష్టమే. అందుకే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ 'యూపీఐ ఆటో-రివర్సల్' వ్యవస్థను తీసుకొచ్చింది. కానీ దీనిపై కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే మీ యూపీఐ లావాదేవీని రివర్స్ చేయడానికి మీరు విజ్ఞప్తి చేసుకోవచ్చు. ఒకవేళ మీరు పొరపాటున నగదును పంపించింది బంధువులు, స్నేహితులు లేక తెలిసినవారికో అయితే వారికి కాల్ చేసి జరిగిన విషయాన్ని వివరించండి. ఆ నగదును తిరిగి పంపాల్సిందిగా విజ్ఞప్తి చేయండి. మీ ప్రమేయం లేకుండా నగదు లావాదేవీ జరిగినట్టు మీ దృష్టికి వస్తే, వెంటనే మీకు ఖాతా ఉన్న బ్యాంక్ శాఖకు, లేదా మీ యూపీఐ సర్వీస్ ప్రతినిధులకు తెలియజేయం డి. ఇది చాలాచాలా ముఖ్యమైనదని గుర్తుంచుకోండి. అలాగే లావాదేవీ రిఫరెన్స్ నంబర్, తేదీ, చెల్లించిన మొత్తం వివరాలను బ్యాంక్ ఇవ్వండి. ఆలస్యం చేసినకొద్దీ నష్టపోయే అవకాశాలు పెరుగుతాయన్నది మరువద్దు.మీ లావాదేవీ షరతులకు లోబడి ఉంటే, మీ బ్యాంక్ లేదా యూపీఐ సర్వీస్ ప్రొవైడర్ (గూగుల్ పే, ఫోన్ పేటీఎం తదితర పేమెంట్ యాప్స్) అంగీకరిస్తే యూపీఐ ఆటో-రివర్సల్ పక్రియ ఆరంభమవుతుంది. అయితే ఇది పూర్తయ్యేందుకు కొంత సమయం పడుతుంది. ఈ పక్రియ పూర్తయితే మీ బ్యాంక్ లేదా యూపీఐ సర్వీస్ ప్రొవైడర్ నుంచి మీకు ధ్రువీకరణ వస్తుంది. ఈ పని విజయవంతమైతే మీ ఖాతాలో ఆ నగదు మొత్తం తిరిగి జమవుతుంది. ఎవరికైనాసరే నగదును పంపే ముందు అన్ని వివరాలను నిశితంగా గమనించండి. అలాగే యూపీఐ లావాదేవీ పెండింగ్ లేదా ఫెయిల్ అయినప్పుడు మాత్రమే మీ ఖాతా నుంచి తగ్గిన మొత్తం మళ్లీ తిరిగొచ్చేందుకు అవకాశం ఉంటుంది. విజయవంతమైన లావాదేవీని తిరిగి వెనక్కి తీసుకోలేము. ఇక యూపీఐ పిన్ నంబర్ భద్రంగా ఉంచుకోవాలి. ఎవరికీ తెలియజేయరాదు. తప్పనిసరి పరిస్థితుల్లో మన మనవాళ్లెవరికైనా పిన్ తెలియజేస్తేసదరు లావాదేవీ ముగిసిన వెంటనే ఆ పిన్ నంబర్ మార్చి కొత్తదాన్ని సెట్ చేసుకోవాలి.

# పెండింగ్ బిల్లులను వెంటనే కార్మికుల ఖాతాల్లో వేయాలి

## స్పందించకుంటే చలో హైదరాబాదే.. గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలి: ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సూతారి రాములు

**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** గత అరునెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సూతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలంటూ మధ్యాహ్న భోజనం కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూతారి రాములు మాట్లాడుతూ గత 22 ఏండ్లుగా మధ్యాహ్న భోజనం వండిపెట్టి కార్మికులు అప్పులతో ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. ప్రతి నెలా బిల్లులు చెల్లించకపోవడంతో ఆందోళనకు గురవుతున్నార న్నారు. గౌరవవేతనం 3 వేలు చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పి నేటికి అమలుచేయడం లేదని కార్మికులు ఎన్నోసార్లు మొరపెట్టుకొన్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ నెల 20 నుంచి సమ్మెలో ఉ న్నా ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా పెండింగ్ బిల్లుల నిధులు విడుదల చేసి కార్మికుల ఖాతాల్లో వేయలేదన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే చలో హైద్రాబాద్ చేపడతామని సుతారి రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు ఎండి ముక్రం,




ఎండి ఉస్మాన్, మునుగోరి హనుమంతు, చిన్నవేని దశరథం, కొంక భాగ్య, పద్మ, హైమతి బేగం, పరమేశ్వరి, సులోచన, సరస్వతి, నర్సు, రాజు, భూమయ్య, గంగు, లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 142 జిఓ ను రద్దు చేయాలి

## జిల్లా నేత జయప్రకాశ్ డిమాండ్



**గద్వాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** జి.ఓ. ఎమ్ఎస్ నంబర్ 142 రద్దు కు సంబంధించి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐఎన్ టియుసి) జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయ ప్రకాష్ ఆధ్వర్యంలో లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శశికళ కు,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సిద్ధప్ప కు వినతి పత్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నేత జయప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు 142 జిఓ గొడ్డలి పెట్టులా ఉందన్నారు. మానవ వనరుల హేతు బద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన చేయాలని, క్షేత్ర స్థాయి నుంచి సమాచారం, సలహాలు సూచనలు తీసుకోకుండా ఇష్టానుసారంగా 142 జిఓ ను విడుదల చేయడం సరికాదని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ 142 జిఓ రద్దు కొరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు అన్నీ క్యాడర్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వము పై వత్తిడి తెచ్చి 142 కి ఓ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసులు, వరలక్ష్మి, శ్యామ్ సుందర్, మక్సూద్, శాదిక్, శ్రీనివాసులు, కిరణ్ కుమార్, వెంకటేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

## ఆసరా, పింఛన్ గుర్తింపు కార్డుల పంపిణీ

## ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల యామపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పెన్షన్ దార్ల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకుపోతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఏదో ఒక రకమైన పెన్షన్ వస్తుందని, కుంటలు, చెరువులు ఎటు చూసినా నీళ్లతో నిండుగా ఉన్నాయని 24 గంటల కరెంటు, రైతులకు పంట పొలాలకి ఉ చిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధు, దళిత బందు, బీసీ బందు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి గొప్ప పథకాలు కేవలం తెలంగాణలో మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ గారిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని, నా తనయుడు సంజయ్ నీ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ కంఠం భారతి రమేష్, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఇబ్రహీం పట్నం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఏలాల దశరథ్ రెడ్డి , సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, ప్రెస్ మిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల్లోని వినాయకులను దర్శించుకున్న జేఎస్ఆర్

## ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో మహిళలు దాదాపు వెయ్యి దీపాలతో (వెల్కం జేఎస్ఆర్) అని ముగ్గులతో తీర్చిదిద్దిన దీపాలు ఆకట్టుకు న్నాయి. ఎల్కతుర్తి మండలం లోని దండేపల్లి, వీర్ల నారాయణపూర్, కోతులనడుమ, వల్భాపూర్, సూరారం, ఎల్కతుర్తి, చింతలపల్లి, దామేర గ్రామాల్లోని పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజల అహ్వానం మేరకు ఆయా గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జేఎస్ఆర్ వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంద రూ సుకసంతోషాలతో వర్ధిల్లాలని ఆ వినాయకుని కోరుకోవడం జరిగింది, చింతల పల్లి గ్రామానికి విచ్చేసిన జేఎస్ఆర్ కు మండల పార్టీ ఆధ్వర్యంలో మహిళలు మంగళ హారతులు, కొలాటలతో స్వాగతం పలికారు. దాదాపు వెయ్యి దీపాలతో వెల్కమ్ జేఎస్ఆర్ అని ముగ్గులతో తీర్చి దిద్దిన దీపాలు ఆకట్టుకున్నాయి, అన్ని గ్రామాల్లో వినాయక మండపాల వద్ద జేఎస్ఆర్ కు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. వెంకటేష్, బీట్ల లింగయ్య, సోలంకి రాజే శ్వర్ రావు, చిర్రా శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, తిరుపతి, రాకేష్, రాజు, యాదగిరి, తిరుపతి, అరుణ్, దేవేందర్, వాంకె రవి, రమేష్, రాజు, రాంబాబు, నానాజీ, సిద్దు, దయాకర్, బాగువాన్, దుర్గయ్య, కనకయ్య, కుమార్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ కార్యాలయంలో మహా అన్నదానం



**కోరుట్ల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** వినాయక నవరాత్రుల్లో భాగంగా ఈరోజు కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల విద్యుత్ శాఖ కార్యాలయంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మెట్టుపల్లి గంగారాం, ఏడీఈ ఆంజనేయ రావు, రూరల్ ఏడీఈ వేణు గోపాల్ రెడ్డి, గంగారాం, రాజ వీరు, సురేష్, దేవ రాజు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ రహదారుల నిర్మాణాలకు భూ సేకరణ త్వరితగతిన చేయాలి

## కలెక్టర్ షేక్ యాష్మీన్ భాషా



**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** జాతీయ రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం రోజున న్యూ ఢిల్లీ నుండి కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి (కో ఆర్డినేషన్) తెలంగాణ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారి 563 నిర్మాణానికి కావలసిన 18.916 హెక్టార్ల భూమి సేకరించడం జరిగిందని తెలిపారు. భూసేకరణను సంబంధించిన ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ నరసింహ మూర్తి, రోడ్లు భవనాల శాఖ ఈఈ శ్రీనివాస్, ఆర్. డబ్లు. ఎస్. డిప్యూటీ ఈఈ రామారావు, జిల్లా పరిశ్రమల కేంద్రం ఐపిఒ సి.హెచ్. ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవ స్కూల్ విద్యార్థుల ఎఫ్ఎస్‌టిపి సందర్శన

**కోరుట్ల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎఫ్ఎస్‌టిపి ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎఫ్ఎస్‌టిపి పని విధానం గురించి వివరించడంతోపాటు, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసుకోవడం, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.





# ప్లాస్టిక్ నిషేధంలో స్టీల్ బ్యాంకుల పాత్ర క్రియాశీలకం

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** ప్లాస్టిక్ నిషేధం లో స్టీల్ బ్యాంక్ ల పాత్ర క్రియాశీలకం, ప్లాస్టిక్ నివారణలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలి. జగిత్యాల పట్టణ 32 వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ కోరే గంగమల్లు, కమిషనర్ అనిల్, ఏఓ శ్రీనివాస్, నాయకులు ఓల్లేం మల్లేశం, సింగ రావు, పిట్ట ధర్మరాజు, బొడ్లా జగదీష్, కట్రోజ్ గిరి, కచ్చు హరీష్, దయాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత గణేశ్ నిమజ్జనమునకు సహకరించాలి

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**రాయపట్నం సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** గణేశ్ నిమజ్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. ధర్మపురి పట్టణ ,రాయపట్నం లో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలు నిమర్జనం జరిగే గోదావరి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసర మైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్ళ ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గలో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందిం చాలని కోరారు. రాబోవు అసెంబ్లీ ఎలక్షన్ లకు సంబంధించి రాయపట్నం వద్ద ఏర్పాటు చేయాల్సిన చెక్ పోస్ట్ ను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మున్సిపల్ చైర్పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కమిషనర్ రమేష్, సి.ఐ రమణమూర్తి, ఎస్సై దత్తాత్రి, ఎంఆర్వో కృష్ణ చైతన్య, మరియు ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ భాస్కర్



**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఐ.టి. మంత్రి కేటిఆర్ పర్యటన సందర్భంగా ధర్మపురిలో స్థలం పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ధర్మపురి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** వచ్చే నెల మొదటి వారంలో రాష్ట్ర ఐటి అండ్ మున్సిపల్ శాఖ మంత్రి కె. తారక రామారావు జిల్లా పర్యటనలో బాగంగా ధర్మపురి పట్టణంలో జరుగు సభాస్థలికి కళాశాల మైదానాన్ని, మరియు హెలిప్యాడ్ ను డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డితో కలిసి పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్. అనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట మున్సిపల్ చైర్పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, సి.ఐ. రమణమూర్తి, ఎస్సై దత్తాత్రి ఉన్నారు.



# టి.ఎస్.ఆర్.టి.సి. హుస్నాబాద్ డిపో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



**హుస్నాబాద్ 25 సెప్టెంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ డిపోలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ ముఖ్య అతిథిగా ఆదర్శ ఉద్యోగుల సన్మాన సభ 'ప్రగతి రథ చక్ర అవార్డ్' కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రీజినల్ మేనేజర్ సుచరిత మేడం మాట్లాడుతూ అందరూ కలిసి కష్టపడి హుస్నాబాద్ డిపోను లాభాల బాటలో తీసుకు రావాలని, డ్రైవర్, కండక్టర్స్ ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు అని ఉ ద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆగస్ట్-2023 మాసంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు సన్మాన పత్రాలు అందజేశారు. అత్యధిక ఆదాయం తీసుకు వచ్చిన డ్రైవర్, కండక్టర్స్ కు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ డిసిహెచ్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సూపర్వైజర్ ఎస్. నర్సయ్య, ఏఎంఎఫ్ సమ్యూల్, ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలపై స్పందించిన కవి హృదయం పెట్లోజు వెంకటాచారి

## కవి హృదయం సాహిత్య వేదిక ఆధ్వర్యంలో కవి పెట్లోజు వెంకటాచారి వర్ధంతి సభ



**జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** జనగామ సూర్యాపేట రోడ్ లో గల మార్క్స్ హౌప్ అకాడమీ లో దివంగత కవి, గాయకులు, రచయిత రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు పెట్లోజు వెంకటాచారి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జీ కృష్ణ అధ్యక్షత వహించారు. పెట్లోజు వెంకటాచారి రచించిన గురుదేవోభవ పుస్తక పరిచయాన్ని కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి మాట్లాడుతూ... ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ఆనాడు సమాజంలో గల అసమానతలు రుగ్మతలపై తన కలం గళంతో పెట్లోజు వెంకటాచారి పోరాడారన్నారు. ముఖ్య అతిథి లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ సామాజిక సమస్యలపై స్పందించిన కవి హృదయం పెట్లోజు వెంకటాచారి అన్నారు. తెలంగాణ రచయితల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి మాట్లాడుతూ సమకాలీన సామాజిక సమస్యలకు అనుగుణంగా గురుదేవోభవ కవిత్వ రచన సాగిందన్నారు. జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిల సోమనరసింహచారి మాట్లాడుతూ సమాజంలో పేదల పక్షాన నిలబడ్డ వారే నిజమైన కవి అని ఒక మానవతావాదిగా ప్రజల పక్షాన నిలబడ్డ నిజమైన కవి పెట్లోజు వెంకటాచారి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, జరసం గౌరవాధ్యక్షులు పొట్టబత్తిని భాస్కర్, తెలంగాణ మైనారిటీ బాయ్స్ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ పోతు అనిల్ బాబు, గడ్డం మనోజ్ కుమార్, దీప్తి రమేష్, చిలుమోజు సాయి కిరణ్, రంగరాజు ప్రసాద్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్ నరేంద్రనాథ్ మంగళంపల్లి రాజు చిన్నోజు సుందరయ్య, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య



**హన్మకొండ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** ఢిల్లీ నుండి జాతీయ రహదారులు, భవనాల కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైల్వేశాఖ అధ్వర్యంలో కాజీపేట నుండి విజయవాడ వరకు మూడవ లైన్ కోసం నిర్మించే 34.34 హెక్టార్ల భూసేకరణ కు గాను 29.71 హెక్టార్ల భూసేకరణ పూర్తి అయిందని, 4.57 హెక్టార్ల భూసేకరణ వివిధ దశలలో పెండింగ్ లో ఉన్నదని, జే. చొక్కా రావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కింద 149 హెక్టార్ల భూసేకరణను గాను 130 హెక్టార్ల భూసేకరణ వివిధ దశలలో పెండింగ్లో ఉన్నాయని, నేషనల్ హైవే పనులకు గాను 171.61 హెక్టార్ల భూసేకరణ కు గాను, 88.59 హెక్టార్ల మంజూరు దశ లో ఉన్నదని, మిగతా 83.02 హెక్టార్ల భూసేకరణ వివిధ దశ లలో పెండింగ్ లో ఉన్నాయని, ఆయా పెండింగ్ ను. త్వరిత గతిన పూర్తి చేయాలని భూసేకరణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి

## అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర



**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపు తూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

## సత్వరమే ప్రభుత్వం చర్చలు జరపాలి : సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం



**జగిత్యాల, సెప్టెంబర్ 25( ప్రజా మంటలు )** తమ డిమాండ్ల సాధన కోసం గత15 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమని వెంటనే ప్రభుత్వాలు చర్చలు జరపాలని సిఐటియు జగిత్యాల జిల్లా కన్వీనర్ ముడుగం రాజలింగు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా ఆర్డీవో ఆఫీస్ ఎదుట అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సోమవారం సిఐటియు నాయకులు సందర్శించి అంగన్వాడీలు చేపట్టిన మానవహారం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సిఐటియు జిల్లా కన్వీనర్ రాజలింగం మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేటర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు చెల్లించాలని కోరారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు ఆత్రం రవీందర్ సంఘీభావం ప్రకటించారు. ఇందులో సిఐటియు జిల్లా కన్వీనర్లు ఇందూరి సులోచన, ఎం.ఏ. చౌదరి, అంగన్వాడీ టీచర్లు సరిత, స్వప్న, శారద, కళావతి, గంగజమున, జ్యోతి, సౌజన్య, మమత, రజిత, పద్మలతోపాటు పలువురు టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# రెండో రోజు గాంధీలో నర్సుల సమ్మె

## సూపరింటెండెంట్ తో చర్చలు.. నేడు హెల్త్ మినిస్టర్ వద్దకు నర్సులు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ నర్సులు రెండో రోజు మెయిన్ బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించి, డ్యూటీలను బహిష్కరించారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. గాంధీలో వివిద కాంట్రాక్ట్ సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తున్న 350 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సుల జీతాలను ఉన్నట్టుండి రూ. 32 వేల నుంచి రూ. 25 వేలకు ప్రభుత్వం తగ్గించిందని వారు వాపోయారు. అలాగే రెగ్యులర్ నర్సులను విడిచిపెట్టి, ఒక్క తమకే రెండు నెలలుగా కంటిన్యూగా నైట్ డ్యూటీలు వేస్తున్నారని, తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కరోనా పాండమిక్ లో సేవలందించిన తమకు ఇస్తామన్న అలవెన్సులు ఇవ్వాలని కోరారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.ఎం.రాజారావు తో నర్సుల అసోసియేషన్ ప్రతినిధులు చర్చలు జరిపారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. 10 రోజుల్లో నర్సుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని డా. రాజారావు వారికి హామీనిచ్చారు. అయితే తాము మంగళవారం హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ను కలసి, తమ సమస్యలను తెలియచేస్తామని నర్సులు తెలిపారు.

# మహిళ రిజర్వేషన్ బిల్లు ద్వారా అణగారిన వర్గాల మహిళలకు న్యాయం జరగదు



**చిగురుమామిడి సెప్టెంబరు 25 (ప్రజా మంటలు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో ఉన్న అణగారిన వర్గాల మహిళలకు ఎలాంటి న్యాయం జరగదని ధర్మ సమాజ్ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే ప్రతిపాదన అభ్యర్థి తాళ్ల నరేష్ విమర్శించారు. మహిళా బిల్లు ద్వారా అగ్రకులాల మహిళలు మాత్రమే పార్లమెంటు అసెంబ్లీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడ్డ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళలకు ఉపకోట కల్పించకుండా ఏ విధంగా వారికి న్యాయం చేస్తారో బిల్లుకు మద్దతి ఇచ్చిన అగ్రకుల పార్టీలు చెప్పాలని ప్రశ్నించారు. బిల్లుకు నిరసనగా మండల కేంద్రంలో ధర్నా మహిళా బిల్లు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలో మహిళ రిజర్వేషన్ పోరాటం చేసిన సందర్భాన్ని గుర్తుచేసారు. దేశంలో ఉన్న అణగారిన వర్గాల మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కల్వకుంట్ల కవిత బిల్లులో ఉపకోట కోరాలని డిమాండ్ చేశారు. బిల్లును సవరించేంతవరకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల ప్రచార కమిటీ సభ్యులు జిల్లెల నవీన్, సురేశ్, రమేష్, భూపతి, శ్యామ్, రాజేందర్,మధు, సతీశ్, మహేష్, తదితరుల పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి



**కోరుట్ల సెప్టెంబర్ 25(ప్రజా మంటలు ):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు పూజలు అందుకొన్న గణ నాయకుని నిమజ్జన ఉత్సవాలు కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని మెట్టుపల్లి డీఎస్పి వంగ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని ప్రజలు కూడ ప్రశాంతంగా, శాంతి యుతంగా నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ వినాయకులను పెట్టె వాహనాలను మంచిగా ఉండేట్టు చూసుకోవాలని, పోలీస్ శాఖ వారు కేటాయించిన సీరియల్ నెంబర్ ప్రకారమే గణేష్ శోభా యాత్ర వాహనాలు బయలు దేరాలని అదే విధంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా నిర్వాహకులు, యువకులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల సిఐ, ఎస్సై లు నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాక్ 25వ వార్షికోత్సవ వేడుకలు



**కోరుట్ల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) 25,వ వార్షికోత్సవ వేడుకలను కోరుట్ల న్యాక్ సెంటర్ ఇంచార్జి చింతల గంగరాజు అధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. న్యాక్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు, మహిళలు అటాపాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చింతల గంగరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ భవన నిర్మాణ కార్మికులకు న్యాక్ సెంటర్ల ద్వారా శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణము రంగంలో పని చేస్తున్న కార్మికులు లెబర్ కార్డు కలిగి ఉన్న వారికి న్యాక్ ద్వార ఎలక్ట్రీషియన్, ప్లంబర్, తాపీ మేస్త్రీ, పెయింటింగ్, వెల్డింగ్ విభాగాలలో 15 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు మధ్యాహ్న భోజనం, యూనిఫారం, హెల్మెట్, నోట్ బుక్, పెన్నులు అందజేయబడతాయన్నారు. లేబర్ కార్డ్ కలిగిన కార్మికులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9182519518, 7674095072 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసిన కాట్రపల్లి ఎంపీటీసీపై అడిషనల్ కలెక్టర్‌కు పిర్యాదు



**హుజూరాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో మూడు కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఎంపీటీసీ రావుల అనిత, ఆమె భర్త రావుల వెంకట్ పై ఆ గ్రామ సర్పంచ్ కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ గ్రామీణ క్రీడాప్రంగణం కోసం కేటాయించిన ఏ1-05 గుంటల ప్రభుత్వ భూమిని గ్రామ సర్పంచ్ చదును చేసి క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు చేయగా అట్టి బోర్డును ఎంపీటీసీ ఆమె భర్త దౌర్జన్యం గా తొలగించి అక్రమ నిర్మాణాలు చేపట్టి కబ్జా చేసి అడ్డుకున్న గ్రామస్థులను బెదిరిస్తున్నారని, పదవి ని అడ్డం పెట్టుకొని మూడు కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న ఎంపీటీసీ పై ఆమె భర్త పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కాసగోని నిరోషా కిరణ్ అడిషనల్ కలెక్టర్ కు పిర్యాదు చేశారు.

# భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారతదేశ ఉనికికి చేసిన సేవలు మరువలేనివని, దేశ అభివృద్ధి కోసం తన ప్రాణాలను సైతం వదిలిన మహామూర్తి ఆయన సేవలను కొనియాడారు. ఆయన స్థాపించిన జనసంఘ్ పార్టీ మహావృక్షమై 1980లో భారతీయ జనతా పార్టీగా అవతరించిందిందని తెలిపారు. బీజేపి ప్రభుత్వం మొదటగా అటల్ బీహార్ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం అదికారంలో కొనసాగుతూ నరేంద్ర మోడీ ప్రధానిగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత దేశ ఉనికిని తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నారెందులా శ్రీనివాస్, బాశెట్టి దుబ్బారజం, శ్రవణ్ రావు, షీలా గంగారాం, ఎడమల వెంకన్న, వనమాల సత్యనారాయన, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, గడసు భూమన్న, సిరిపురం గంగారాం, మహేష్ సంపత్ రావు, బొగ ధేవన్న, కొత్తకొడ బలన్న, జనార్ధన్, నరేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

## ఫార్మసిస్ట్ డే వేడుకల్లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** రక్తదానం మహాదానమని దాతలు ఇచ్చే రక్తంతో ఎందరివో ప్రాణాలను కాపాడొచ్చని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఫార్మసిస్ట్ డే ను పురస్కరించుకొని కెమిస్ట్, డ్రగిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ రక్తదానం మహదానమని దాతల రక్తం ఎందరివో ప్రాణాలను కాపాడుతాయన్నారు. దాతల నుంచి సేకరించిన రక్తంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరికో ప్రాణంపోయవచ్చన్నారు. ప్రతిఒక్కరు ప్రతి ఆరునెలలకు ఒకసారి రక్తదానం చేయాలని అప్పుడే రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు. జితే జితే రక్తదాన్.. జాతే జాతే నేత్రదాన్ అన్న చందంగా విధిగా రక్తదానం, నేత్ర దానాలు చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఫార్మసీస్ట్ డే సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు, వీరి సేవలను పొందుతున్న వైద్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిబిరంలో కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు గాలిపెల్లి నర్సయ్యతోపాటు అసోసియేషన్ సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఐ.ఎం.ఏ అధ్యక్షులు తాటిపాముల సురేష్ కుమార్, డా అజయ్, డా. రాచకొండ శ్రీనివాస్ తోపాటు మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



వేములవాడ రూరల్ మండలం బొల్లారం, నిజామాబాద్ గ్రామాలలోని వినాయక మండపాలలో పూజలు చేసిన బీజేపీ నాయకురాలు తుల ఉమ

## రైతులకు విత్తనోత్పత్తి గురించి అవగాహన కల్పించిన ఎస్.ఆర్. యూనివర్సిటీ కళాశాల విద్యార్థులు






ఎల్కతుర్తి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): మండల కేంద్రం లోని ఆరెపల్లి గ్రామంలో గ్రామీణ అవగాహన కృషి - అనుభవం కార్యక్రమంలో భాగంగా ఎస్.ఆర్. యూని వర్సిటీ కి చెందిన కళాశాల విద్యార్థులు గ్రామంలోని రైతులకు విత్తనోత్పత్తి గురించి అవగాహన కల్పించారు. దీని లోని భాగంగా రైతులకు శీతంద్రనాషిణి, కీటక నాశినీలను ఉపయోగించి విత్తనోత్పత్తి ప్రక్రియ విత్తనోత్పత్తి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త లు, మరియు దానివల్ల కలిగే లాభలను ప్రొ. సాయికృష్ణ సమక్షంలో వివరించారు. రైతులకు ఇప్పటినుండి విత్తనాలను విత్తనోత్పత్తి నాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు డి. నందిత నాయక్, జి. వైష్ణవి, టి. రక్షిత, అఫ్రిన్, టి. సంజన, సి. హెచ్. సృష్టి, గ్రామ సర్పంచ్ బూర్గుల రామారావు, పంచాయతీ కార్యదర్శి చిదురాల రాజేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కే యూ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం




హన్మకొండ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): కాకతీయ విశ్వవిద్యాలయంలో "ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "హెల్త్ కేర్ లో ఫార్మసిస్ట్ ల పాత్ర అవశ్యం" అని విశ్రాంత ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి కిషన్ అన్నారు. రోజు రోజుకు ఫార్మసిస్ట్ ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కళాశాల అడ్జెంక్ట్ ఆచార్యు లు ఆచార్య అచ్చయ్య మాట్లాడుతూ రోగి రక్షణ, మందుల ప్రభావం, తీవ్రత ను అంచనా వేయటం లో కుడా ఫార్మసిస్ట్ ల ప్రాధాన్యత ఉంటుందని, రోగి కి వైద్యునికి మధ్య వారధిగా ఫార్మసిస్ట్ లు ఉంటారన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య నరసింహా రెడ్డి, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ స్వరూప రాణి, కళాశాల ఆచార్యులు ఆచార్య సమ్మయ్య, ఆచార్య కృష్ణవేణి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ షాయెధ, సహాయ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్ బాబు, ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సుజాత, డాక్టర్ భాగ్య, డాక్టర్ ప్రియాంక బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలేజీల్లో ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

### ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్

### గాంధీ మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ పై అవేర్నెస్



సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): కాలేజీల్లో ఎవరైన ర్యాగింగ్ కు పాల్పడినట్ల యితే కఠిన చర్యలు తప్పవని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎన్ఎంసీ రూపొందించిన యాంటీ ర్యాగింగ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్ అన్నారు. సోమవారం గాంధీ మెడికల్ కాలేజీలో మెడికోలకు యాంటీ ర్యాగింగ్ యాక్ట్ పై నిర్వహించిన అవేర్నెస్ క్యాంపులో ఆయన మాట్లాడుతూ..జూనియర్ల పై ర్యాగింగ్ కు పాల్పడి, సీనియర్లు తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్, మద్యం లాంటి చెడు అలవాట్లకు బానిసలు కావద్దని, వాటికి దూరంగాఉంటే బాగుంటుందన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా, విక్రయించిన పోలీసులకు, కాలేజీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, వారి పేరు చెప్పకుండా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. కృష్ణమోహన్, సైకియాట్రిక్ డిపార్ట్ మెంట్ హెచ్వోడీ, ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉమాశంకర్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## నేడు అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి

జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటన లో తెలిపారు. మంగళవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఉదయం 11:00 గంటలకు చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా మత్స్య అధికారికి వినతిపత్రం ఇచ్చిన తెలంగాణ గంగపుత్ర సంఘం



హన్మకొండ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘములో గతంలో సభ్యులుగా ఉన్న గంగపుత్రులను తిరిగి పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘములో సభ్యులుగా కొనసాగించగలరని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘము గ్రేటర్ వరంగల్ నగర ఉపాధ్యక్షులు పూస శ్రీనివాస్, పెగడపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘము ఉపాధ్యక్షులు ముద్రగడ రాజేందర్, సభ్యులు రాచకట్ల రాజేందర్, పొక్కుల సారంగపాణి, రాచకట్ల నారాయణ స్వామి, గబ్బెట కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి.. మా నినాదం విధానం



హైదరాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళ లాగా ముందుకెళ్తున్నామనిమంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండల అభివృద్ధికి బాటలు వేస్తూ పెద్ద ఎత్తున నిధులతో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపట్టే పనులకు శ్రీకారం చుట్టిన కందుకూరు మండలంలోని ఆయా గ్రామాలలో 12 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్డులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులుకు, సొసైటీ గౌడాన్ నిర్మాణ పనులకు, ఫంక్షన్ హాల్, బీసీ కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్ల తో పాటు మొత్తం 64 పనులకు ఉదయం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. ఊరూరా సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్న మంత్రి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...కందుకూరు మండల రూపురేఖలు మారిపోనున్నాయన్నారు.అక్టోబరు ఒకటో తేదీన మెడికల్ కళాశాలకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. దాంతో పాటు ఈ ప్రాంతం వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మెట్రో రైలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని,ప్రజలందరి తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో రెసిడెన్షియల్ న్యాయ కళాశాల ఏర్పాటు చేసినట్లు, న్యాయ విద్య చదవాలనే వారికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చాయని,స్వచ్ఛతకు నిలయాలుగా మరాయన్నారు. మన తెలంగాణ పల్లెలకు జాతీయ స్థాయిలో అవార్డులు రావటమే అందుకు నిదర్శనం అన్నారు.రాష్ట్రంలో 12 వేల 769 గ్రామపంచాయతీలలో ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లను సమకూర్చి, నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలను, పల్లే ప్రకృతి వనాలు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో 1 వెయ్యి 329 కోట్ల 73 లక్షల వ్యయంతో వైకుంఠ దామాలను పూర్తి చేయటం జరిగిందన్నారు. అదే విధంగా రైతుల కోసం 535 కోట్ల 44 లక్షల వ్యయంతో రాష్ట్రంలో 2 వేల 601 రైతువేదికలను నిర్మించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించారని, అదే విధంగా అర్హులైన వారికి గృహ లక్ష్మి పథకం కింద 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యంకు బాటలు వేస్తూ, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ, రోడ్లు, లైట్లు, తాగునీరు, డ్రైనేజీలు, పాటు మహేశ్వరం నియోజకవర్గములో అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాం అన్నారు. రైతు బంధు, రైతు భీమా,ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్లు, దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధు,గృహ లక్ష్మి,లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కేసీఆర్ గారి సర్కార్ కు ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇన్ని ప్రజా ప్రయోజన కార్యక్రమాలు దేశంలో ఏ ఒక్క బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్టాల్లో అమలు కావటంలేదని, దేశానికే నేడు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఉపాధిహామీ నిధులతో రైతు వేదికలు కడితే కేంద్రం వాటికి సంభందించిన డబ్బులు తిరిగి కట్టాలని ఆడిగిందన్నారు. రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాచాలూరు-తిమ్మాపూర్ రోడ్డుకు 21 కోట్లతో ప్రతిపాదనలు పంపటం జరిగిందని,త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేస్తారనే నమ్మకం ఉందన్నారు. అన్నారు. నియోజకవర్గములోని పట్టణ ప్రాంతాల్లో 11 చెరువులు దాదాపు 40 కోట్ల వరకు నిధులు వెచ్చించి సుందరీకరిస్తున్నట్లు, తిమ్మాపూర్ చెరువు వద్ద కుడా పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ఎవరు ఎం చేస్తున్నారు. ఏ ప్రభుత్వాలు ఎవరి కోసం పని చేస్తున్నాయో ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఎవరెన్ని రకాలుగా ప్రశ్నించిన మళ్ళీ తెలంగాణ లో వచ్చేది కేసీఆర్ సర్కార్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 15 లక్షల దళిత కుటుంబాలకు 10 లక్షల చొప్పున దశలవారీగా అందిస్తాం అన్నారు.బీసీ, మైనార్టీలకు కూడా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తాం అన్నారు. కందుకూరు మండలంలోని పలు గ్రామాలలో మంత్రి అనేక శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.

## భక్తి శ్రద్ధలతో ఏకాదశి వేడుకలు

### ధర్మపురిలో భక్తుల దైవ దర్శనాలు.. రామ కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): సుప్రసిద్ధ గోదావరీ తీరస్థ ప్రాచీన పుణ్య తీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో, భాద్రపద శుద్ధ ఏకాదశి పర్వ దిన వేడుకలను సోమవారం సాంప్రదాయ రీతిలో వైభవంగా జరుపుకున్నారు. దీనినే వామన ఏకాదశి అంటారు. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు నిద్రకు ఉపక్రమించి, బాద్రపద ఏకాదశికి రెండు నెలలు అయిన సందర్భంగా పక్కకు ఒత్తిగిల్లు తాడు. ఆ ఒత్తిలడం ఎడమనుండి కుడికి కనుక దీనిని "పర్శ్వ పరివర్తినేకా దశి" అని కూడా అంటారు. ఏకాదశి పర్వదిన సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి, ఆర్టీసీ బస్సులలో, ప్రైవేటు వాహనాలలో సోమవారం ఉదయాత్పూర్వం నుండి శ్రమకోర్చి ఏతెంచిన భక్తులు, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, గోదావరి మాతను పూజించి, మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం దైవ దర్శనార్థం దేవాలయాలకు తరలి వెళ్ళారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్ ఆధ్వర్యంలో ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఆర్చక పురోహి తులు బొజ్జా సంతోష శర్మ, సంపత్ కుమార శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, రాజగోపాల శర్మ, దేవాలయాల అర్చ కులు విధివిధాన వేదోక్త, పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పర్వ దిన పూజలు, నిత్య కళ్యాణాదులను నిర్వహించారు. పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య సభ్యులు పర్యవేక్షించారు. ఏకాదశి తిథి పర్వదినాన వివిధ ఆల యాలలో క్షీరాభిషేకాది కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అశేష భక్తులు ఏకాదశి సందర్భ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. సోమవార సహిత ఏకాదశి పర్వదిన సందర్భంలో క్షేత్ర ముత్తయిదువులు ప్రత్యేక వ్రతాలను ఆచరించారు.

## వైశ్య భవన్ గణేశున్ని సందర్శించిన జిల్లా ఎస్పీ భాస్కర్



జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్ లో శ్రీ గణేశ మంటపాన్ని సోమవారం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు, అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం గణేష్ మండపం వద్ద కొలువై ఉన్న విగ్నేశ్వర స్వామికి ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంటపనిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం బాధ్యులు జిల్లా ఎస్పీని స్వామివారి శేష వస్త్రముతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ బాధ్యలు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ లో అఖిలపక్ష విద్యార్థి సంఘాల మహా ధర్నా




హుజూరాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం సోమవారం రోజున చేపట్టారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయ కులు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5177 కోట్ల పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 5 సంవత్సరాల నుండి రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులకు మొండిచెయ్యి చూపుతూ విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని వారు అన్నారు. విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ పెంచాలని నిరసన కార్యక్రమము చేపట్టామని విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ రాకపోవడం వలన ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు మీరు డబ్బులు కడితేనే మీ సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో విద్యార్థుల నుండి అనేక ఫీజులు వసూలు చేస్తున్నారని, వాటిని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. విద్యా రంగం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, కనీస ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు కూడా దాని ఊసే తీయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్మెంట్ లు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్, ఎస్ ఎఫ్ ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పొడిషెట్టి అభిలాష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమారపు వెంకటేష్, పి డి ఎస్ యు (ప్రజపంత) జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్, పిడిఎస్ యు (న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి కూతాడి రానా ప్రతాప్, ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్, నరేష్ , అఖిల్, నాగరాజు, బన్నీ , పవన్, కిరణ్, సమీర్, యశ్వంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాము యాదవ్, సాగర్, విష్ణు, రోహిత్, అజయ్, శివమణి, పిడిఎస్యు (ప్రజాపంత) జిల్లా నాయకులు అనిల్, శివ, అరవింద్, నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సందీప్, నీరజ్, శివకృష్ణ ,కార్తీక్, అరుణ్, ఈశ్వర్, పిడిఎస్యు (న్యూ డెమోక్రసీ) జిల్లా నాయకులు శ్రీకాంత్, రవితేజ, అజయ్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ కాంగ్రెస్ లోకి భువనగిరి అనిల్ రెడ్డి



హైదరాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): భువనగిరి డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి భేటీ. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి సన్నిహితుడైన అనిల్ రెడ్డి, కొంత కాలం క్రితం బిఆర్ఎస్ లోకి వెళ్లారు. పార్టీలో ప్రాధాన్యత లేకపోవడం, వెంకటరెడ్డితో ఉన్న పొర పొచ్చాలు ఉండడంతో ఈయన పార్టీ మారాడు. జూబ్లీహిల్స్ లోని కుంభం నివాసానికి వెళ్లి కలిసిన రేవంత్ రెడ్డి. ఇటీవల బీఆరెస్ లో చేరిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ లోకి రావాలని ఆహ్వానించిన రేవంత్ రెడ్డి. త్వరలోనే సొంతగూటికి వెళ్లనున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

## ప్రజావాణిలో గృహలక్ష్మి లబ్దిదారులతో కలిసి పిఎసిఎస్ చైర్మన్ ఫిర్యాదు



జగిత్యాల సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): తమ 12 మంది పేర్లు అర్హుల జాబితాలో ఉన్నా ప్రొసీడింగ్స్ ఇవ్వడం లేదంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన జగిత్యాల రూరల్ మండలం మోరపల్లికి చెందిన లబ్ధిదారులు. లబ్దిదారులకు బాసటగా వెంటనే ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కలెక్టర్కు బాధితులతో కలసి అధికార బీఆర్ఎస్ పార్టీ పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ ప్రజావాణి గడప తొక్కిన 12 మంది లబ్ధిదారులు.

## ఈనెల 30 నుంచి ఓటర్లకు బ్యాలెట్ పేపర్లు..

### తెలంగాణ వైద్య మండలి ఎన్నికలు



సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 ( ప్రజామంటలు) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రాష్ట వైద్య మండలికి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబందించిన వివరాలను రాష్ట్ర మాజీ హెల్త్ జాయింట్ డైరెక్టర్, ఇండిపెండెంట్ గా టీ.ఎస్.ఎమ్.సీ. మెంబర్ కు పోటీ చేస్తున్న డా. జి. హనుమాన్లు సోమవారం మీడియాకు వివరించారు. ఈ నెల 30 నుండి తెలంగాణా రాష్ట్ర వైద్య మండలిలో నమోదు చేసుకున్న రాష్ట్రంలోని 48405 మంది వైద్య ఓటర్లకు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లో ఉన్న అడ్రస్ కు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా బ్యాలట్ పేపర్ల పంపిణీ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ బ్యాలట్ పేపర్లోని 96 మంది పోటీ చేస్తున్న అభ్యర్థులలో 13 మందికి మాత్రమే ఓటు వేయాలన్నారు. 13 కంటే కంటే ఎక్కువ మందికి ఓటు వేస్తే ఆ ఓటు చెల్లదన్నారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని. తమ అమూల్యమైన 13 ఓట్లను కోరడం లేదని. తమ అమూల్యమైన 13 ఓట్లలో ఒక ఓటును తనకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్లకు వచ్చే కవరులో రెండు కవర్లు ఉంటాయని. ఒకటి ఓటర్ కవరు, రెండోది డిక్లరేషన్ కవరు అని తెలిపారు. ఓటు పత్రంపై 13 మందికి మించకుండా ఓటు వేసి దాన్ని ఓటర్ (చిన్న) కవరు లో ఉంచి సీల్ చేయాలని, ఓటరు పత్రంపై పేరుగాని, సంతకం గాని మరేదైనా రాతలు గాని ఉంటే ఆ ఓటు చెల్లదన్నారు. ఓటర్ (చిన్న) కవరుతో పాటు పూర్తి చేసి, సంతకం చేసిన డిక్లరేషన్ పత్రాన్ని డిక్లరేషన్ (పెద్ద) కవరులో ఉంచి రిజిస్టర్ పోస్ట్ ద్వారా రిటర్నింగ్ ఆఫీసర్ కు 30 నవంబర్ సాయంత్రం5 లోగా చేరేటట్లు పంపాల్సి ఉంటుందని వివరించారు.

## రైతుల పంట నష్ట పరిహారం చెల్లించాలని వినతిపత్రం



జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వడగండ్ల వర్షానికి నష్ట పరిహారం నిధులు వెంటనే రైతుల అకౌంట్ లో వెయ్యాలని డిమాండ్ చేస్తూ జిల్లా అదనపు కలక్టర్ రోహిత్ సింగ్ కి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దర్మబిక్షం మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో కురిసిన భారీ వడగండ్ల వర్షానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న 20160 మంది రైతులకు భారీ పంట నష్టం జరిగిందని, రైతులను ఆదుకోవడానికి రైతుల పక్షాన నిలబడి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తే స్పందించిన జిల్లా అధికార యత్రాంగం పర్యటన చేసి నష్ట పోయిన రైతులకు ఎకరానికి 10, 000/- చెల్లిస్తాం అని హామీ ఇచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు యకన్నా రాథోడ్ పాల్గొన్నారు.

prajamantalau daily pages (26-09)_times of varha main (13-2).qxd 9/26/2023 6:40 AM Page 7





తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదించి పంపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్ ఎమ్మెల్సీ. రాష్ట్ర గవర్నర్ తిరస్కరించడం బాధకరమని, వెంటనే అమోదించి పంపాలని ప్రకటనలో కోరిన బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జనగామ నారోజు రామేశ్వరాచార్యులు.



జనగామ జిల్లా గుండ్లగడ్డ కిష్ట బావి వద్ద గణేష్ నవరాత్రులు భాగంగా పటూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం. అన్నదాత బాల్ది ఐలమ్మ వారి కుమారుడు యోగేష్ కృష్ణవేణి దంపతులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ గుదినేని త్రియంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోకిక శివాజీ, సిరిమల్లె అనిల్ కుమార్, గట్టు దామోదర్, కొత్తపల్లి సత్తయ్య, బాల్య యోగేష్ పాల్గొన్నారు. (ప్రజామంటలు):

# ప్రజావాణి ధరకాస్తులు వెంటనే పరిష్కరించాలి

జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని లతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న ఆర్జీలను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సోమవారం దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం కి చెందిన మహమ్మద్ మసూద్ అలీ, తన భూమిలో చెక్ డ్యాము లు నిర్మించాలని తనకు నష్టపరిహారము ఉద్యోగం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. కొడకండ్ల మండలం, రామారం గ్రామానికి చెందిన గుగులోతు మోహిత్ సింగ్, తన భూమి రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని పట్టేదారు పాస్ బుక్ లో నమోదు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. జనగామ మండలం, పెద్దపహాడ్ గ్రామానికి, చెందిన కారే శ్యామల, తమభూమి కొటేషన్ నాలా కన్వర్షన్ గా ఆన్లైన్ లో చూపిస్తుందని తాము ఎలాంటి దరఖాస్తు చేయలేదని వ్యవసాయ భూమిగా నమోదు చేయాలని కోరారు. పాలకుర్తి మండలం, గ్రామానికి చెందిన కె.నిరంజన్ రెడ్డి, తన భూమిని ధరణిలో నమోదు చేసి పాసుబుక్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇలా తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలలో నుండి కలిపి ( 86 ) దరఖాస్తులు వచ్చాయని వెంటనే పరిష్కరించుటకు తగు ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, సిపిఓ ఇస్మాయిల్, డీఈవో వినోద్ కుమార్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్ డిఎస్ఓ రోజా రాణి, ఎన్పీడీసీఎల్ ఎస్సీ ఈ వేణుమాధవ్, కలెక్టరేట్ సూపర్డెంట్ మన్నూరి, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్లెం పిఎసిఎస్ అక్రమాలపై తెలంగాణ రైతు సంఘం సర్వే

జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కళ్లెంలోని ప్రాథమిక సహకార సంఘం పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను పాలకవర్గం రైతుల కోసం తీసుకుంటున్న చర్యలను అవినీతి కార్యక్రమాలను రైతులు వివరించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ మాట్లాడుతూ కళ్లెం ప్రాథమిక సహకార సంఘంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని, 2006లో డైరెక్టర్ గా పనిచేసిన మల్లేష్ తదనంతరం క్లర్కు అవతారం ఎత్తి సీఈఓ గా పనిచేసిన రవీందర్ రావు క్రింద పనిచేస్తూ భూమి లేని రైతులకు నేడు సిఇఓ గా ఉన్న మల్లేశ్ సైతం తప్పుడు పేర్లు అక్షరాలు మార్చి కొంత మంది డైరెక్టర్లు 2011 నుండి 2014 వరకు చేసిన డైరెక్టర్లు వారి ఇంట్లోనే భూమిలేని వారిని సైతం వ్యవసాయ రుణాల పేరుతో ఒక్కొక్కరు సుమారు 10 లక్షల రూపాయలు తీసుకున్నారని, ఈ అవినీతి అక్రమాలకు కారకులు అయిన వ్యక్తిని సిఇఓ గా నియమించారని విమర్శించారు. 2014 నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు దఫాలుగా రుణమాఫీ చేసిందని కానీ ఎంత మంది రైతులకు రుణమాఫీ అయిందని వివరాలు సీఈఓ రైతులకు చెప్పడం లేదని నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా మీరు రుణాలు మాఫీ కాలేదని కొంతమంది రైతుల వద్ద డబ్బులు వసూలు చేశారని చేసిన డబ్బులను బ్యాంకులో జమ చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేష్, రైతులు కొమురయ్య, దొండంబాయ్ మల్లేశం, మబ్బు బిక్షపతి, ఐలయ్య, గానుగుపాడు సత్తయ్య పాల్గొన్నారు.



# పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ధర్నా

## ప్రజావాణిలో వినతిపత్రం




జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): జనగామ జిల్లా సీపీఐ అధ్వర్యంలో ఇండ్లు లేని పేదలకు స్థలాలు యివ్వాలని కలెక్టరెట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న మాట్లాడుతూ జనగామ పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా స్వంత ఇండ్లు లేక కిరాయలు కట్టలేక ఎన్నో యిబ్బందులకు గురవుతున్నారని, కుటుంబాలను పోషించుకోలేని పేదలకు ప్రభుత్వం ఆదుకోవడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ అధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నా గుర్తించటం లేదని అన్నారు. యిప్పటికైనా ఇండ్ల స్థలాలు యివ్వాలని, స్థలాలు వున్న వారికి 5 లక్షలు నిర్మాణానికి యివ్వాలని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ లు యివ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, సిహెచ్ ఆరుణ, చల్లోజు మల్లేష్ వెంకటాద్రి, గుగులోత్ సఖి, గుర్రం మదు, కొంపెల్లి ఎల్లయ్య, వెంకటయ్య, సిద్ధయ్య పాల్గొన్నారు. అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

# అంగన్వాడీ, ఆశా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి



గొల్లపల్లి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): గొల్లపెల్లి మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో అంగన్వాడీ, ఆశా ఉద్యోగులలో కలిసి నిర్వహించిన ధర్నా రాస్తారోకో కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక గిర్దావార్ రాణి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి ఉద్యోగుల, ఆశా వర్కర్లు గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తుంటే ఉద్యోగ సంఘులు, కార్మిక సంఘలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత శాఖ మంత్రులు, ప్రభుత్వం పైన ఉంటుందని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యోగస్తులు పని చేయడం జరిగిందని, అలాంటి ఉద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమ్మె చేస్తుంటే స్థానికంగా ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇప్పటివరకు వారి దగ్గరకు వచ్చి వారి సమస్యలను తెలుసుకోకపోవడం చాలా బాధాకరమని, వారు కేవలం గౌరవ వేతనంతో పాటు,ఉద్యోగ భద్రత,ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ ఇవ్వమని మాత్రమే కోరుతున్నారని, కేసీఆర్ జీతమో,మంత్రి కొప్పుల ఈశ్వర్ జీతమో అడగటం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరిం చాలని,లేని పక్షంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, ధర్మపురిలో వచ్చే నెల మొదటి వారంలో మంత్రి కేటీఆర్ పర్యటనను కూడా అడ్డుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్ రేవెళ్ల సత్యనారయణ, సర్పంచ్ చిర్ర గంగాధర్, సర్పంచ్ తిరుపతి రెడ్డి రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు నేరెళ్ళ మహేష్, దిలీప్, గంగాధర్, మహిపాల్, శేఖర్, నక్క విజయ్, రమేష్, రాజు, వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమ్యూనిటీ భవనానికి భూమి పూజ



చిల్వూర్ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ లొడేదం రజితరవీందర్ మహిళా కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేసినారు. ఈ భవనానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎమ్మెల్సీ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కౌడ సంపత్, వార్డు సభ్యులు గాలి కనుకయ్య, జొడుముంతల అరుణ, శోభ, ఉప్పరి అరుంధతి, భూక్యా భుజ్జమ్మ, వీరన్న, కూరపాటి దేవేందర్, బండారి వేణు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అద్యక్షుడు గాలి ప్రవీణ్, గూళ్ళ ప్రకాష్, బూర రాజు, వెనిషెట్టి రామకృష్ణ, గుండేబోయిన రాజు, జక్కుల వీరన్న, గుండేబోయిన పెద్ద రాజయ్య, మోతె కిట్టయ్య, మాచర్ల రమేష్, తోందురు నరేష్, వివాపోతన రమాదేవి, బూస అరుణ, పలు గ్రామాల మహిళ సంఘం గ్రూప్ సభ్యులు చిన్న పెండ్యాల వాస్తవ్యులు ఇల్లందుల సుదర్శన్ మరియు గ్రామ ప్రజల, పాల్గొన్నారు.

# చట్టసభల్లో ముదిరాజులకు అవకాశాలు కల్పించాలి

## కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి



జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల ముదిరాజ్ కుటుంబాలు ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ కూడా చట్టసభలు రానివ్వకుండా రాజకీయ అవకాశం కల్పించలేదని,ఈసారి కల్పించాలని కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజు అన్నారు.సోమవారం జనగామ జిల్లా ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగిన ముదిరాజుల చైతన్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పిట్టల కుమార్ ముదిరాజు అధ్యక్షత వహించారు. ఈసంపదర్భంగా డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ.... మొట్టమొదటి తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య అని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో 65 లక్షల ముదిరాజ్ కుటుంబాలు ఎన్నడూ కనబడలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయాల్లో ముదిరాజులను రాజకీయాల నుండి వెలివేశారని ఆరోపించారు. రాజ్యాంగం ఇచ్చిన రాజకీయ హక్కు కోసం శక్తివంతం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజులు బలగంతో రాజకీయ పార్టీలకు ఓటు హక్కు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి హైకోర్టు న్యాయవాది చింతల యాదయ్య బిసి వర్గానికి తీరమని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పిట్టల కుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ముదిరాజుల సమస్యల పట్ల పోరాడి నాయకుడు లేదని తెలిపారు. కీర్తి వీరేందర్ మాట్లాడుతూ మేమెంత మాకు ఎంత చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం నాయకులు పిట్టల సురేష్, పట్టణ యువత నాయకులు కాగితాల అజయ్, గడ్డం శ్రీనివాస్, ప్రొఫెసర్ నరసింహులు, మాజీ ఉద్యోగుల సంఘం నాయకులు రాజయ్య, కీర్తి లక్ష్మి నరసయ్య, తుపాకులు రాములు, కట్ల సదానందం, పిట్టల సత్యం, సానబోయిన ఉమేష్, గుర్రపు వెంకటేశ్వర్లు, చిక్కుడు రాములు, వంగాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**భారీ ర్యాలీ:** ముదిరాజు చైతన్య సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ముదిరాజు భారీగా తరలివచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి సభాస్థలి కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలి కొనసాగింది. సభాస్థలి ముదిరాజులతో కిక్కిరిసిపోయింది.ఈ మధ్యకాలంలో ఇలాంటి భారీ ఇదే ప్రథమని పలవురు చర్చించుకుంటున్నారు.



తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో రామగుండం నియోజకవర్గ ఎంఎల్ఏ గా గెలిపించాలని సింగరేణిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను కోరుతున్న తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ (ప్రజామంటలు)

మహిళలపై జరిగిన దాడికి నిరసనగా చేసిన

# "జనగామ పట్టణ బంద్ సంపూర్ణం"



జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): జనగామ పట్టణంలోని గుండ్లగడ్డలో గత మూడు రోజుల కింద వినాయక మండపం దగ్గర మహిళలపై జరిగిన దాడికి నిరసనగా గణేష్ ఉత్సవ సమితి పిలుపు మేరకు జనగామ పట్టణ బంద్ సంపూర్ణంగా కాగ వ్యాపార వాణిజ్య వర్గాల విద్యాసంస్థలు సంపూర్ణంగా బంద్ పాటించాయి. ఈ బంద్ కు బిజెపి, వివిధ హిందూ సంఘాలు మద్దతు ప్రకటించి జనగామ పట్టణమంతా బైకు ర్యాలి నిర్వహించారు. ఉత్సవ సమితి ప్రతినిధులు గునిగంటి రామకృష్ణ, బచ్చు బాలనారాయణ మాట్లాడుతూ.... ఉత్సవాలు హిందూ ఐక్యతకి సంఘటన శక్తికి నిదర్శనంగా నిలుస్తున్నా యని, అటువంటి సంప్రదాయాన్ని ఐక్యతగా తర్వాత తరానికి అందించాలని, ఈ క్రమంలో ఏమైనా సంఘటనలు జరిగితే ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు. ఈ సందర్భంగా బంద్ కు సహకరించిన పట్టన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ప్రతినిధులు ఆరుట్ల దశమంత రెడ్డి, చింతకింది సంతోష్, కొంతం శ్రీనివాస్,బెజాడి బీరప్ప, ఉడుగుల రమేష్, చౌడ రమేష్, శివరాజ్ యాదవ్, క్రాంతి, మహిపాల్, రాకేష్, వెంకట్ రెడ్డి, గుజ్జుల కుమారస్వామి, కీర్తి నర్సయ్య, వివిధ గణపతి మండపాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలి

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



జనగామ సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలి. రేషన్ కార్డు లో ఉన్న ప్రతి ఒక్కరూ రేషన్ దుకాణంలో వేలి ముద్ర, ఐరిష్ ద్వారా ఈ-కేవైసీ చేయించుకొని వివరాలను నమోదు చేయించుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ కోరారు. ఈ నెల 30 వరకు రేషన్ దుకాణాలు తెరిచి ఉంచవలేనని సంబంధిత రేషన్ డీలర్స్ కి ఆదేశాలు జారీ చేయబడినవని ఈ సందర్భంగా తెలిపారు. ఈ-కేవైసి చేయడానికి చివరి తేదీ అంటూ ఏమిలేదనీ ఎలాంటి ఛార్జీలు లేవని తెలిపారు, షాప్స్ తీయని యెడల అట్టి డీలర్ల పై చర్యలు తీసుకోబడతాయనీ తెలిపారు. ఈ అవకాశాన్ని కార్డ్ దారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# కారు ఢీ కొట్టిన వ్యక్తి మృతి

గొల్లపల్లి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలము లోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆకుల రాజేశం వయసు సం 45 తన టీవీఎస్ ఎక్సెల్ టిఎస్ 21 డి 1120 పై దట్నూరు నుంచి లక్ష్మీపూర్ కు వెళుతుండగా చిలువకోడూరు ఎక్స్ రోడ్డుకు వచ్చేసరికి జగిత్యాల నుండి రాజారాం కి వెళ్తున్న కారు డ్రైవర్ అతివేగంగా వస్తు నడిపి రాజేశం ఢీ కొట్టగా ఎడమ కాలుకు, ఇతర చోట్ల రక్త గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు రాజేశం భార్య ఆకుల నంద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనుమాండ్ల నరేష్ తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com